తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

బుధవారం 05.02.2025 | సంపుటి : 11 సంచిక : 207 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698






# దేశవ్యాప్తంగా కులగణన జరగాలి

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం

### స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం సీట్లిస్తాం

### విపక్షాలు సిద్ధమా?.. సీఎం రేవంత్‌రెడ్డి సవాల్



- కులగణన సర్వేపై సభలో కొనసాగిన వాడీవేడి చర్చ
- బీసీలకు పథకాల్లో లబ్ధి చేకూర్చాలన్నదే మా లక్ష్యం
- భూముల వివరాలు అడిగితే భారాస నేతలకు భయమెందుకు?
- గత ప్రభుత్వ సమగ్రసర్వే నివేదికను ఎందుకు దాచింది?
- సర్వేలో కేసీఆర్,కేటీఆర్, హరీశ్‌లు సహా బీఆర్‌ఎస్ నేతలు ఎవరూ పాల్గొనలేదు
- కులగణననివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను

మిగతా 2లో..



## పాతపన్ను విధానాన్నే కొనసాగిస్తాం

### రద్దు చేసే ఆలోచన లేదు: నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ(జనంసాక్షి): యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో

మిగతా 2లో..



## కుంభమేళా మృతుల సంఖ్య ఎందుకు దాస్తున్నారు?

### అఖిలేశ్ యాదవ్

లక్నో(జనంసాక్షి):అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా లో ఇటీవల తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్యను ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం దాచిపెడుతోందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు.

మిగతా 2లో..

## ఎస్సీలను 3 గ్రూపులుగా విభజించాలి

### వర్గీకరణ కమిషన్ సిఫారసు

హైదరాబాద్(జనంసాక్షి): ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదిక సారాంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను గుర్తించినట్టు కమిషన్ పేర్కొంది. ఎస్సీలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని సిఫారసు చేసింది .గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (15 ఉపకులాల జనాభా 3.288శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (18 ఉపకులాల జనాభా 62.748శాతం), గ్రూప్-3లోని ఎస్సీ 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (26 ఉప కులాల జనాభా 33.963శాతం) కల్పించాలని తన నివేదికలో పేర్కొంది. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ శాసనమండలి ఆమోదం తెలిపింది.

## కులగణనపై పెదవి విరిచిన విపక్షాలు

2లో

సర్వేలో లెక్కలపై సమగ్ర చర్చ జరగాలని డిమాండ్

తెలంగాణ శాసనసభ, మండలిలో పట్టుబట్టిన సభ్యులు

## ఎస్సీ వర్గీకరణతో ఉపకులాలకు మేలు

- దీనిపై సుప్రీంతీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం
- కేంద్రానికి కులగణన దారి చూపిస్తుంది
- ప్రధానిపై కూడా ఒత్తిడి పెరుగుతుంది
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి4(జనంసాక్షి):ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏక సభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం వెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డితెలిపారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియాతో జరిగిన చిట్‌చాట్ లో ఆయన మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదన్నారు. వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదని.. ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. కులగణన రాజకీయం కోసం చేయడం లేదు ఈ డాక్యుమెంట్ ను డెడికేటెడ్ కమిషన్ తీసుకుటుందని.. కమిషన్ తగిన నిర్ణయం తీసుకొంటుందన్నారు. 88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చాం, 33 శాతం సీట్లు ఇచ్చామని తమకు చిత్తశుద్ధి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్టు ఇచ్చిన క్రిమిలేయర్ ను తిరస్కరించామని.. బీసీ రిజర్వేషన్ల పై కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకే

మిగతా 2లో..

## రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై దుర్మరణం



### జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో కారు-బైక్ ఢీకొన్న ఘటనలో ఎస్సై శ్వేత మృతి

జగిత్యాల (జనంసాక్షి): జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు వద్ద కారు-బైక్ ఢీకొన్న ఘటనలో ఎస్సై శ్వేతతో పాటు మరొకరు మృతిచెందారు.కారు తొలుత బైక్‌ను.. ఆ తర్వాత చెట్టును బలంగా ఢీకొట్టింది. ఎస్సై కారు డ్రైవ్ చేస్తూ.. ఆర్మకొండ నుంచి జగిత్యాల

మిగతా 2లో..

## రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు

సిద్ధమవుతున్న భాజపా

2లో



## కాలనీల చుట్టూ గోడలు కడితే కూల్చేస్తాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

2లో

## మన్మోహన్ సింగ్ స్మారక నిర్మాణానికి స్థలం కేటాయింపు

### కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ(జనంసాక్షి):మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ డిసెంబర్‌లో తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన స్మారకం ఏర్పాటు కోసం కేంద్రం భూమి కేటాయించిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్మారకం కోసం ఇచ్చిన స్థలం పక్కనే ఉన్న ఈ భూమిని సింగ్ కుటుంబ సభ్యులకు ఇచ్చిందని పేర్కొన్నాయి.

మిగతా 2లో..



## పార్టీ ఫిరాయింపులపై సమాధానమివ్వండి

పార్టీ మారిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు

సుప్రీం ఆదేశాల మేరకు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి

హైదరాబాద్,ఫిబ్రవరి4(జనంసాక్షి): పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్‌ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్‌ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్‌ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది.

మిగతా 2లో..

## సంక్షేమం పేదలకు చేరుతుంది

- మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యం
- వికసిత భారత్ మా ధృడసంకల్పం
- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం



న్యూఢిల్లీ(జనంసాక్షి):రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మ విశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు.

మిగతా 2లో..



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఈసీ

హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ ఆరాటం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(జనంసాక్షి):బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది.

మిగతా 2లో..

## అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను

# తిప్పిపంపుతున్న ట్రంప్



- మిలిటరీ విమానంలో పలువురి తరలింపు
- దేశంలోని అక్రమవలసదారులపై ఉక్కుపాదం
- వెతికి పట్టుకుని మరీ దేశం దాటిస్తున్న వైనం




వాషింగ్టన్,ఫిబ్రవరి4(జనంసాక్షి): అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా

మిగతా 2లో..

## సుంకాలపై కాస్త వెనక్కు తగ్గిన ట్రంప్

మెక్సికో, కెనడాలపై టారిఫ్‌లను నెలరోజులపాటు నిలిపివేత..

2లో

## ట్రంప్ బేరాలాట!

ఉక్రెయిన్‌కు సాయానికి ప్రతిఫలంగా ఆ దేశంలోని అరుదైన ఖనిజాలను వినియోగించుకుంటామని డిమాండ్

వార్త 2లో

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులనూ పట్టించుకోని ప్రభుత్వం

కనీసం హాస్పిటల్‌కు వెళ్దామన్న డబ్బుల్లేని పరిస్థితి : హరీశ్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి): చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు

మిగతా 2లో..

## చంద్రుడిపైకి చైనా చక..చక..

మూన్‌రేసులో దూసుకెళుతున్న డ్రాగన్

### దక్షిణధ్రువంపై నీటి అన్వేషణ కోసం స్మార్ట్ రోబోటిక్ 'ఫ్లయర్ డిటెక్టర్'ను పంపించేందుకు చైనా ఏర్పాట్లు



బీజింగ్(జనంసాక్షి):చంద్రుడిపై అన్వేషణ రేసులో చైనా దూసుకెళుతోంది. అక్కడ దక్షిణ ధ్రువంపైకి నీటి అన్వేషణ కోసం స్మార్ట్ రోబోటిక్ 'ఫ్లయర్ డిటెక్టర్'ను పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్టు కథనంలో ప్రచురించింది. బీజింగ్ చెందిన లూనార్ మిషన్‌లు భవిష్యత్తులో అక్కడ రీసెర్చి స్టేషన్లు ఏర్పాటు చేయడం కోసం అవసరమైన క్షేత్ర స్థాయి సమాచారాన్ని సేకరిస్తున్నారు. 2026లో చేపట్టనున్న ఛాంగే-7 మిషన్‌లో ఈ ఫ్లయింగ్ రోబో డిటెక్టర్‌తోపాటు

మిగతా 2లో..

### ఇన్ఫార్మర్ అనుమానంతో
# ఇద్దరు గ్రామస్తుల హత్య
### ఐఈడి పేలి ముగ్గురు జవాన్లకు గాయాలు



**చర్ల(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా లోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో తలాబ్ పారా బుగ్గి చెరులో చెందిన కరమ్ రాజు(32), మద్వి మున్నా(27) అను ఇద్దరు గిరి జనులను సోమవారం అర ్ధరాత్రి మావోయిస్టులు ఇంట్లోకి చొరబడి హత్య చేశారు. ఈ ఘటనను బీజాపూర్ జిల్లా ఇంటెలిజెన్స్ అధికారులు ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**ఐఈడి పేలి ముగ్గురు జవాన్లకు గాయాలు**

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టుల సంచరిస్తున్నారని నిఘా వర్గాల పక్కా సమాచారం మేరకు మంగళవారం సైనిక బృందాలు సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న క్రమంలో ఐ ఈ డి మరియు స్పైక్ హోల్ కారణంగా మొత్తం ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. గాయపడిన ముగ్గురిని తోటి సైనికులు హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని బీజాపూర్ జిల్లా పోలీసులు ధృవీకరించారు. ముగ్గురు పరిస్థితి సాధారణంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా మిగిలిన జవాన్లు ఆ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.

## పార్టీ ఫిరాయింపులపై సమాధానమివ్వండి

- పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి

ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

## మన్మోహన్ సింగ్ స్మారక నిర్మాణానికి స్థలం

ఈ ప్రక్రియ కోసం సింగ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయనున్న ట్రస్ట్ కోసం ప్రభుత్వం వేచి చూస్తోందని మీడియా కథనాలు తెలిపాయి. ఒకసారి అది ఏర్పాటైన తర్వాత ఆ స్థలాన్ని అప్పగించనుంది. అంతేగాకుండా నిర్మాణం నిమిత్తం రూ.25 లక్షలు ఇవ్వనుంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలోని రాష్ట్రీయ సమితి కాంప్లెక్స్‌లో ప్రణబ్ ముఖర్జీ స్మారకం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఈ విషయాన్ని గత నెల ఆయన కుమార్తె శర్మిష్ఠముఖర్జీ ధ్రువీకరించారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కుంభమేళా మృతుల సంఖ్య ఎందుకు దాస్తున్నారు?

మంగళవారం పార్లమెంటులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.'ప్రభుత్వం నిరంతరం బడ్జెట్ గణాంకాలు ఇస్తూనే ఉంది. అదేవిధంగా.. మహాకుంభమేళాలో మరణించిన వారి గణాంకాలు సైతం ఇవ్వాలి. అక్కడి ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. కుంభమేళా నిర్వహణ బాధ్యతలు ఆర్మీకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నా. మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, మందులు, ఆహారం, రవాణా వంటి అన్ని వివరాలను పార్లమెంటులో సమర్పించాలి. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిజాన్ని దాచిన వారిని శిక్షించాలని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నేరం లేకుంటే ఆ గణాంకాలను ఎందుకు దాచారు?.' అని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. మహా కుంభమేళా లో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు.

## పాతపన్ను విధానాన్నే కొనసాగిస్తాం

దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే-బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## సంక్షేమం పేదలకు చేరుతుంది

ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నామన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణన జరగాలి

ఎందుకు బయటపెట్టలేదోచెప్పాలన్నారు. దానిని పబ్లిక్డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. 'రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్టాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం.జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధానిపైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్లాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు.

**గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు భయటపెట్టలేదు?**

కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు.భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. "కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు" అని అన్నారు."గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు భయటపెట్టలేదు? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదు" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## ఎస్సీ వర్గీకరణతో ఉపకులాలకు మేలు

కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబ్లీ కి రాని వారు అసెంబ్లీ టైం గురించి మాట్లాడుతున్నారుని విమర్శించారు. ఉదయమే సభ ప్రారంబించి వెంటనే వాయిదా వేయడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే గురించి కొంత మంది మాట్లాడుతున్నారని.. ఆ రిపోర్ట్ ఎక్కడ ఉందో కూడా తెలియదని రేవంత్ చెప్పుకొచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేసారు.. ఎలా చేసారు.. ఆ రిపోర్ట్ ఎక్కడ పెట్టారో ఎవరికీ తెలియదన్నారు. మేము ఎన్నికల కోసం కులగణన చేయలేదు..అభివృద్ధి ఫలాలు అందించడం కోసమే మా తాపత్రయం అంతా.. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ఉప ఎన్నిక గురించి మాట్లాడుతున్నారు.. సిరిసిల్ల లో కేటీఆర్ సూసైడ్ చేసుకుంటడేమో అని వ్యంగ్యంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ప్రొసీజర్ లో భాగమని రేవంత్ అన్నారు. సుప్రీంకోర్టు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయడంతో తాము ఉపఎన్నికలకు రెడీ అని కేటీఆర్ ట్వీట్ చేయడంపై రేవంత్ ఇలా స్పందించారు.

## కులగణనపై పెదవి విరిచిన విపక్షాలు
### సర్వేలో లెక్కలపై సమగ్ర చర్చ జరగాలని డిమాండ్

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం సందర్భంగా ఉభయ సభల్లో కులగణన , ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చ జరిగింది. ఈ చర్చలో శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడారు. మధుసూదనాచారి మాట్లాడుతూ, కులగణన లెక్కలపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉందని, తమకు ఈ విషయంలో తగిన అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన చెప్పిన ప్రకారం, ఈ డేటా వివరాలు ఇప్పటివరకు అందరికీ అందుబాటులో లేవని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో బీసీలకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, కానీ ప్రభుత్వం కొంత కాలయాపన చేశిందని విమర్శించారు. అటు, కోర్టు జోక్యం చేసుకున్న తర్వాత కులగణన జరిగిందని ఆయన వెల్లడించారు. కులగణనపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారని, కానీ ప్రస్తుతం జరుగుతున్న సర్వేను కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు, దానికి విదేశాల్లోని తెలంగాణవారు కూడా పాల్గొన్నారని కవిత గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు చేసిన సర్వేలో బీసీ జనాభా 20 లక్షల మేర తగ్గినట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ డేటాను బయట పెట్టే అంశాన్ని ఆశించామని, కానీ అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ, ఈ డేటాతో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవాలని ఉద్దేశించింది అనే ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ ఏమీ ప్రకటించలేదని ఆమె వ్యాఖ్యానించారు. కవిత, బీసీలకు హామీలను పటిష్టంగా అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం చెప్పినట్లు కులగణనలో ఓసీల జనాభా పెరిగిందని, మిగతా కులాల జనాభా ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా, కులగణనపై కొనసాగుతున్న చర్చలు, ప్రభుత్వం తీసుకునే చర్యలు ఇంకా స్పష్టతకు రాలేదు. అయితే.. ఈ క్రమంలోనే తెలంగాణ శాసనమండలిని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిరవధిక వాయిదా వేశారు,

**ఎన్నికల సమయంలోనే బీసీలు గుర్తుకు వస్తున్నారు: భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన సర్వేపై వాడివేడి చర్చ జరిగింది. కులగణన సర్వే నివేదికలో పొందుపర్చిన అంశాలపై భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్, భారాస ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు బీసీలు గుర్తుకు వస్తున్నారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఓట్లు పొందేందుకే బీసీ నినాదం అందుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు, రాష్ట్ర జనాభా సంఖ్యకు పొంతన లేదన్నారు. "ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4.33 కోట్లు అని తెలుస్తోంది. కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.76 కోట్లుగా తెలుస్తోంది. టికెట్ల కేటాయింపు దగ్గర నుంచే బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై దుర్మరణం

వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆమె మృతదేహాన్ని జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. జగిత్యాల పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శ్వేత విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆమె కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లిలో ఎస్సైగా పనిచేశారు.

### ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నిలకు సర్వం సిద్ధం

ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830 గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261 గా ఉంది. ఈ ఎన్నికల్లో మరోమారు అధికారం దక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాలని ఆప్ భావిస్తోంది.కాంగ్రెస్ కూడా ఒంటరి పోరాటం చేస్తోంది. తృణమూల్, సమాజ్‌వాది పార్టీలు ఆప్‌కు మద్దతుగా నిలిచాయి.

## కాలనీల చుట్టూ గోడలు కడితే కూల్చేస్తాం

**హైదరాబాద్(జనంసాక్షి):** చుట్టుపక్కల కాలనీలకు దారులను మూసేస్తూ కాలనీల చుట్టూ ప్రహరీలు నిర్మించుకుంటే కూల్చివేత తప్పదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కాలనీ లేఅవుట్లకు గోడలు కట్టుకోవడం చట్టవిరుద్ధమన్నారు. ప్రహరీ నిర్మించుకోవడానికి అనుమతులు ఒప్పుకోవన్నారు. చట్టవిరుద్ధంగా అడ్డుగోడలు నిర్మించి తమ కాలనీలకు దారి లేకుండా చేస్తున్నారంటూ సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇటీవల నారపల్లిలో నల్లమల్లారెడ్డి లేఅవుట్‌లో 4కి.మీ పొడవున లేఅవుట్ చుట్టూ నిర్మించిన ప్రహరీని కూల్చడంతో..ఇతర ప్రాంతాల బాధితులు వరుసకట్టారు. మొత్తం 71 ఫిర్యాదులు ప్రజావాణికి అందాయి. వారం నుంచి రెండు వారాల్లో విచారణ పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. తమ ప్లాట్లను నల్ల మల్లారెడ్డి కబ్జా చేశారని ఘట్‌కేసర్ మండలం కొర్రెములకి చెందిన ఖాజా మీరన్ మొయినుద్దీన్ ఫిర్యాదు చేశారు. అల్వాల్‌లోని యాప్రాల్ నాగిరెడ్డి గొలుసుకట్టు చెరువును కాపాడాలని యాప్రాల్ కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ ఆర్.చంద్రశేఖర్ కోరారు.

### అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను
# తిప్పిపంపుతున్న ట్రంప్

ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

### ట్రంప్ బేరాలాట!

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు పూర్తిగా బిజినెస్ టైకూన్‌లా ఇతర దేశాలతో డీల్ చేస్తున్నారు. తాజాగా ఉక్రెయిన్‌కు చేసే సాయంపైనా ఇలాగే ఓ మెలిక పెట్టారు.కీవ్‌కు తమ సైనిక సాయం కావాలంటే.. అక్కడి అరుదైన ఖనిజాలను వినియోగించుకొనే అవకాశం వాషింగ్టన్‌కు ఉండాలనే కండీషన్ పెడతామని వెల్లడించారు. ఇప్పటికే ఐరోపాలోని భాగస్వాముల కంటే అమెరికానే అత్యధిక సైనిక, ఆర్థిక సాయాలను జెలెన్‌స్కీ సర్కారుకు అందించిందని గుర్తు చేశారు.'వారికి అవసరమైనప్పుడల్లా నిధులు, పరికరాలు ఇచ్చాము. ఐరోపా వారు ఈ విషయంలో వారి మాట నిలబెట్టుకోలేదు. వారు చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలి. మాతో పోల్చుకుంటే వారు చాలా తక్కువ నిధులు, ఆయుధాలు ఇచ్చారు. కనీసం మాతో సమానంగా అన్నా ఇవ్వాలి. ఉక్రెయిన్ వద్ద చాలా అరుదైన ఖనిజాల భాండాగారం ఉంది. అందుకే మేము ఆ దేశంతో ఓ డీల్ చేసుకోవాలనుకుంటున్నాం. మాకు ఆ ఖనిజాలు లభిస్తే.. మేము వారికి అవసరమైనవి ఇస్తాము. మాకు అరుదైన ఖనిజాల లభ్యతలో భద్రత అవసరం. దానిని వారు మాకు ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్-రష్యా విషయంలో మేము చాలా పురోగతి సాధించాము. భవిష్యత్తులో ఏం జరగబోతోందో మనం చూస్తాము. ఆ మూర్ఖపు యుద్ధాన్ని ఆపనున్నాం' అని పేర్కొన్నారు.

## సుంకాలపై కాస్త వెనక్కు తగ్గిన ట్రంప్

**న్యూయార్క్(జనంసాక్షి):** మెక్సికో, కెనడాను సుంకాలతో భయపెట్టిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా ఆ దేశాలకు కాస్త ఉపశమనం కల్పించారు. ఇరుదేశాల అధినేతలు అమెరికా సరిహద్దుల వెంట భద్రతను కట్టుదిట్టం చేస్తాయని హామీఇవ్వడంతో టారిఫ్‌ల అమలును నెల రోజుల పాటు నిలిపివేశారు.దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందిస్తూ.. ట్రంప్ నిర్ణయంపై హర్షం వ్యక్తంచేశారు."అధ్యక్షుడు ట్రంప్‌తో మంచి సంభాషణ జరిగింది. సరిహద్దుల భద్రత కోసం 1.3 బిలియన్ డాలర్ల ప్రణాళికను అమలుచేస్తున్నాం. అమెరికన్ బలగాల భాగస్వామ్యంతో సరిహద్దుల్లో కొత్త సాంకేతికతను అమలుచేస్తాం. సిబ్బందిని పెంచుతాం. కొత్త ఛాపర్లను మోహరిస్తాం. ఫెంటనిల్ రవాణాను ఆపేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటాం. సరిహద్దు రక్షణ కోసం 10వేల మంది బలగాలు పంపిస్తాం. దీంతోపాటు ఫెంటనిల్ జార్‌ను నియమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ మత్తు పదార్థాన్ని సరఫరా చేసేవారిని ఉగ్రవాదులుగా పరిగణిస్తాం. వ్యవస్థీకృత నేరాలు, మనీలాండరింగ్, ఫెంటనిల్‌పై పోరాటానికి కెనడా-యూఎస్ జాయింట్ స్ట్రయిక్ ఫోర్స్‌ను ఏర్పాటుచేస్తాం. మేం కలిసి పనిచేసే వరకు ప్రతిపాదించిన టారిఫ్‌లు కనీసం 30 రోజుల పాటు నిలిపివేసేందుకు అంగీకారం కుదిరింది" అని ట్రూడో తన 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు. కాగా అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది.

## చంద్రుడిపైకి చైనా చకచక

భాగం కానుంది. దీంతోపాటు ఓ ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌ను పంపించనుంది. ఈ యాత్రలో జాబిల్లిపై గడ్డకట్టిన మంచు, అది ప్రయాణించిన మార్గాలను స్పష్టంగా గుర్తించడమే లక్ష్యం. ఇక ఈ మిషన్ దక్షిణ ధ్రువంపై ల్యాండ్ కావడం దాని సామర్థ్యాన్ని తెలియజేస్తుంది.ఈ ప్రాజెక్ట్ డిప్యూటీ చీఫ్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్న టాంగ్ యూహువా మాట్లాడుతూ.."చంద్రుడిపై గడ్డకట్టిన నీటిని విజయవంతంగా గుర్తించగలిగితే.. భూమిపై నుంచి అక్కడి నీటిని తరలించాల్సిన సమయం, ఖరీదును గణనీయంగా తగ్గిస్తుంది. దీంతో మానవ స్థావరాన్ని అక్కడ ఏర్పాటు చేయడం సాధ్యమవుతుంది. చంద్రుడి తర్వాత అంగారకుడిపై అన్వేషణను సులువు చేస్తుంది. ఇక స్మార్ట్ రోబో కఠినమైన ప్రదేశాల వద్ద కూడా ల్యాండ్ కాగలదు. మనిషి ఎత్తైన ప్రదేశం నుంచి దూకితే ఎలా కాళ్లను కొంచెం మడతపెడతారో ఇది కూడా అలాగే చేస్తుందని వెల్లడించారు" అని పేర్కొన్నారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులనూ పట్టించుకోని ప్రభుత్వం

గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య సవ ్యస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు.

### రాహుల్‌పై సభా హక్కుల
# ఉల్లంఘన నోటీసులు
### సిద్ధమవుతున్న భాజపా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని భాజపా ఎంపీలు యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం లోక్‌సభలో రాహుల్ మాట్లాడుతూ పదేపదే చైనా పేరును ప్రస్తావించిన విషయం తెలిసిందే. కాగా ఆయన చెప్పేవన్నీ అబద్ధాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించడంతో లోక్‌సభలో వాతావరణం వేడెక్కింది.రాహుల్ తాను చేసిన ఆరోపణలకు సంబంధించి సరైన ఆధారాలు అందించడంలో విఫలమైతే ఆయనపై సభా హక్కుల ఉల్లం ఘన కింద చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలుస్తోంది. కాగా ఇటీవల కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీపై భాజపా ఉల్లంఘన నోటీసు ఇచ్చింది బడ్జెట్ సమావేశాల ప్రారంభోపన్యాసం సందర్భంగా రాష్ట్రపతి ముర్ము చేసిన ప్రసంగాన్ని ఉద్దేశి స్తూ అభ్యంతరకర పదాలు వాడినందువల్లే ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.లోక్‌సభలో మాట్లాడిన రాహుల్ తయారీ రంగంలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందన్నారు. ఆ దేశానికి చెందిన మోటార్లు, బ్యాటరీలు, ఆప్టిక్స్‌ల దిగుమతులపై ఇప్పటికీ భారత్ ఆధారపడటాన్ని ఆయన తప్పుబ ట్టారు. మోదీ చేపట్టిన 'మేకిన్ ఇండియా' విఫలం కావడం వల్లే బీజింగ్ నుంచి వస్తువులు దేశంలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# ఆశ్రమ పాఠశాలల్లో కీచకులు!



## రక్షణ కల్పించే వారే కాటేస్తున్నారు!!

### అధికారుల పర్యవేక్షణ లోపం.. విద్యార్థుల పాలిట శాపం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి):** వారంతా ముక్కుపచ్చలారని చిన్నారులు.. తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఎన్నో ఆశలతో తల్లిదండ్రులను, బంధువులను వదిలి సుదూర ప్రాంతంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు వచ్చి విద్యనభ్యసిస్తున్నారు. వారి బాగోగులు చూసేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను ప్రతినెలా ఖర్చు చేస్తుంది. విద్యార్థుల రక్షణ తొలి ప్రాధాన్యంగా సంక్షేమ అధికారులకు బాధ్యతలు అప్పగించింది. కన్నబిడ్డల వలె, కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన ఒక డిప్యూటీ వార్డెన్ వారి రక్షణ మరిచి విచక్షణారహితంగా కాటేస్తున్నాడు. అభం శుభం తెలియని ఆ చిన్నారులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక వారిలో వారు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. లైంగిక వేధింపులు శృతిమించడంతో తీవ్రంగా నలిగిపోయిన ఆ చిన్నారులు ప్రధానోపాధ్యాయుడికి విషయం తెలియజేశారు. దీనిపై ఆ ప్రధానోపాధ్యాయుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో ఏటీడీఓ విచారణ నిర్వహించారు. విచారణ పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందించడం వరకు బాగానే ఉన్నా పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలి. తల్లిదండ్రుల స్థానంలో ఉన్న అధికారులు ఇంత పెద్ద ఘటన జరిగినా పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వ నిబంధనలు ఎలా ఉన్నప్పటికీ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరిస్తూ, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రుల మనసు గెలుచుకునేవారు. ఇలాంటి ఒక హృదయ విదారకమైన ఘటన గురించి తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు చేసేది లేక తమకు తప్పదన్నట్లుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించగా, కేసు తీవ్రత బయటపడింది. దీంతో ఫోక్సో కేసును నమోదు చేశారు.

**పర్యవేక్షణ లోపమే కొంపముంచింది..!**

ఖమ్మం జిల్లా పరిధిలోని గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, ఇతర పాఠశాలను డివిజన్ అధికారులు నిత్యం పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రతిరోజు క్షేత్రస్థాయి పర్యటన చేసి ఆయా ఇనిస్టిట్యూషన్లలో జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యలు, అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలి. వాటి పరిష్కారం నిమిత్తం నివేదికను తయారుచేసి డీడీకి అందించాల్సి ఉంటుంది. ఏ పాఠశాలకు వెళ్లినా ఆ డివిజన్ అధికారి విద్యార్థులతో సంభాషిస్తూ వారిని మోటివేట్ చేస్తూ సమస్యలు తెలుసుకోవాలి. సమస్యలు ఉన్నప్పటికీ అక్కడ పనిచేసే వార్డెన్ కు, క్షేత్ర స్థాయి సిబ్బందికి భయపడి సమస్యలను బయటకు చెప్పేందుకు విద్యార్థులు ముందుకురాకపోవచ్చు. ఈ నేపథ్యంలో వారిలో ఆత్మస్థైర్యాన్ని కల్పించి, వారికి నేనున్నానంటూ భరోసా ఇస్తూ సమస్యలను వెలికి తీయాలి. ఇవేమీ గిరిజన శాఖ పరిధిలోని వసతి గృహాలు విద్యాలయాల్లో, ఆశ్రమ పాఠశాలలో పూర్తిస్థాయిలో జరుగుతున్నట్లు కనిపించడం లేదు. డివిజన్ అధికారులు కొన్నిచోట్ల తూతూ మంత్రంగా పర్యటన నిర్వహిస్తూ విద్యార్థుల రక్షణ బాధ్యతను గాలికి వదిలేసినట్లు కొన్ని సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

**విస్తు గొలుపుతున్న ఘటనలు..**

ఈ శాఖ పరిధిలో ఇటీవల బయటకు వస్తున్న కొన్ని సంఘటనలు అందరిని విస్తు గొలుపుతున్నాయి. ఇటీవల ఓ పాఠశాలలో డిప్యూటీ వార్డెన్ విద్యార్థుల పట్ల లైంగిక దాడికి పాల్పడుతున్నట్లు రుజువు కావడంతో ఐటీడీఏ పీవో సస్పెన్షన్ వేటు వేశారు. అయితే ఈ ఘటన ఒక్క రోజుతో జరిగింది కాదు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గానీ, క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించే ఏటీడీవో గాని విద్యార్థుల పరిస్థితిని గుర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇలాంటి ఘటనలు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడతాయి. ఇంతటి సమస్యను గుర్తించకపోక విషయం తెలిసిన వెంటనే పోలీసులకు సైతం సమాచారం అందించకుండా గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో జిల్లాలోని ఒక బాలికల వసతి గృహంలో వార్డెన్ బాలికపై వేధింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదు రావడంతో అధికారులు విచారణ నిర్వహించారు. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవం లేదని విచారణ అధికారి నిగ్గు తేల్చారు. డిప్యూటీ వార్డెన్ ను ఆ వసతి గృహ బాధ్యతల నుంచి తప్పించారు. 60 ఏళ్లకు పైబడిన వార్డెన్ అన్న పేరుతో బాలికల వసతిగృహం ఇన్చార్జి బాధ్యతలను అప్పగించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇలాంటి ఘటనలు విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. జిల్లాలో డిప్యూటీ డైరెక్టర్ ఇలాంటి ఘటనల పట్ల చాలా సీరియస్ గా ఉంటారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి వాటిని సహించరనే పేరు ఉంది. అయితే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించే, పర్యవేక్షణ చేయాల్సిన అధికారుల తప్పిదాల వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీటిపై ఐటిడిఎ పిఓ పూర్తిస్థాయిలో దృష్టి సారించి ఖమ్మం జిల్లాలో ఆ శాఖ పాలనా తీరును చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొత్తంగా ఘటనలను పరిశీలిస్తే అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థుల పాలిట శాపంగా మారింది.



## త్వరలో ఎంఎంటీఎస్ సర్వీసుల పెంపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** ప్రయాణికులకు దక్షిమ మధ్య రైల్వే ఓ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే చర్లపల్లి నుంచి పలు రైళ్లు నడుస్తుండగా.. త్వరలో ఎంఎంటీఎస్ సర్వీస్ లను మరింత పెంచనున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ప్రకటించారు. ప్రస్తుతం చర్లపల్లి నుంచి ఒక ఎంఎంటీస్ నడుస్తుండగా.. మరో 4, 5 నెలల్లో ఈ సర్వీసులను మరిన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ – గుంటూరు మార్గంలో డబ్లింగ్ పూర్తయితే మరికొన్ని రైళ్లు నడిపే వెసులుబాటు ఉంటుందని, మరో పక్క ఎక్స్ ప్రెస్ రైళ్లలోనూ జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచేందుకు పనులు సాగుతున్నాయని తెలిపారు. రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనుల నేపథ్యంలో 10 జతల రైళ్లను తరలించనున్నామని తెలిపారు. ఈ రైళ్లకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులుంటాయన్నారు. హైదరాబాద్ స్టేషన్, కాచిగూడ, సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులతో తలెత్తే ఒత్తిడిని తగ్గించేందుకు మరిన్ని రైళ్లను చర్లపల్లి నుంచి నడపాలని నిర్ణయించామని చెప్పారు. ప్రయాణికుల డిమాండ్ కు అనుగుణంగా చర్లపల్లి నుంచి మరిన్ని ఎంఎంటీఎస్ లు నడుపుతామని స్పష్టం చేశారు. చార్మినార్, గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ లను మార్చి నుంచి నడుపుతామని, మే నెలాఖరుకల్లా మరో 8 జతల రైళ్లను నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జైన్ చెప్పారు. ఘట్ కేసర్ – యాదాద్రి ఎంఎంటీఎస్ లైన్ కోసం రూ.650 కోట్లు ఖర్చవుతుందని, దీనికి సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధం చేశామని జైన్ అన్నారు. త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం రూ.491 కోట్లు బకాయి పడిందని తెలిపారు. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ ట్రైన్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి యాదగిరిగుట్టకు కొత్తగా మూడో లైను వేయాల్సి ఉంది. ఇది పూర్తయితే కేవలం రూ.20 ఛార్జీతో హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు చేరుకోవచ్చు. ఇక రాష్ట్రంలో చేపట్టిన అమృత్ స్టేషన్ల అభివృద్ధి పనులు వచ్చే ఏడాది చివరి వరకు పూర్తవుతాయన్నారు. పింక్ బుక్ ను పార్లమెంటులో ఇంకా ప్రవేశపెట్టకపోవడంతో రైల్వే బడ్జెట్ కేటాయింపుల వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని జైన్ చెప్పారు. ప్రాజెక్టులు, సర్వేలు, డీపీఆర్ లు, సౌకర్యాలు వంటి అంశాలన్నీ పింక్ బుక్ లోనే ఉంటాయన్నారు. ఇక ఈసారి రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు భారీగానే కేటాయింపులున్నాయి. ఏపీకి రూ.9.417 కోట్లు, తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయించామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే కాజీపేటలో రైల్వే ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.

## స.హ చట్టం అమలు బాధ్యత ప్రభుత్వాలదే!

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)

సమాచార హక్కు చట్టాన్ని అమలుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి వనరుల కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై రెండవ రోజు శిక్షణా తరగతుల్లో పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం శిక్షణా తరగతుల కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాధవ్, ఫ్యాకల్టీ ఇన్చార్జ్ కె.సౌమ్య రాణి ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగాయి. ప్రతి వినియోగదారుడు తన ఫిర్యాదును భారత ప్రభుత్వ ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అదేవిధంగా సుప్రీంకోర్టులో గాని తెలంగాణ హైకోర్టులో గాని వాటి వెబ్సైట్లలో బాధితులు సమాచారం చట్టం ప్రకారం తెలుసుకోవచ్చు అని తెలిపారు. దేశం మొత్తం మీద మహారాష్ట్ర రాష్ట్రంలో ఈ సమాచార హక్కు చట్టం విజయవంతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఒక మహారాష్ట్రలో మాత్రమే 8 మంది సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించడం ఇక్కడ గొప్ప విషయం .. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఈ సమాచార హక్కు చట్ట విషయంలో సరిగా అమలు చేయడం లేదని సమాచారం సరిగా కూడా ఇవ్వడం లేదని పాల్గొన్న వక్తలు ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. బీహార్లో ఫోన్ ద్వారా సమాచార హక్కు చట్టం జాన్కారి అనే వ్యవస్థ ద్వారా వివరాలు తీసుకుంటున్నారని ఇలాంటి విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలుపరచడానికి కృషి చేస్తే సమాచార హక్కు చట్టం ద్వారా బాధితులకు




ఉపయోగపడుతుందని పలువురు తెలిపారు. ప్రపంచంలోనే ప్రజలకు సంబంధించిన ప్రతి విషయము అనగా పన్నులకు సంబంధించి గాని, వ్యక్తిగత వివరాలు గానీ లాంటి అంశాలను ఇతర దేశాలైన నార్వే, స్వీడన్, పిన్ ల్యాండ్ లాంటి దేశాలు ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ బహిర్గతం చేస్తున్నాయి. అదేవిధంగా పరుగు దేశమైన పాకిస్తాన్లో ప పారదర్శకత ప్రభుత్వాలు లేక పోవడం మన దురదృష్టం..ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఆళ వందార్ వేణుమాధవ్, రాళ్ల బండి రాజన్న, పెద్దపల్లి కోటిలింగం, మెరుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం




**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్న ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025–26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరన చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించగా.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఐసెట్ పరీక్షలు జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. 2025–26 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల చేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మార్చి 17నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. సోమవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ అరుణకుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బీ రవీంద్రారెడ్డి పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

## బీసీలను వంచించిన ప్రభుత్వం

- ముఖ్యమంత్రి బీసీల ద్రోహి
- బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** సర్వే చేయించి బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇస్తామని ఇప్పుడు కోర్టు జడ్జిమెంట్లను కోడ్ చేస్తూ పార్టీ పరంగా ఇస్తామని మాట మార్చడం అత్యంత దుర్మార్గమని బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర అన్నారు. అబద్ధాలకు ప్రతి రూపమే కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఎలక్షన్స్ కు ముందు కామారెడ్డి డిక్లరేషన్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన సర్వే చేయించి 42 శాతం బీసీలకు అధికారికంగా రిజర్వేషన్లు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో కల్పిస్తామని ప్రమాణం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి నేడు సీట్లపై కూర్చుని అదే బీసీలకు అన్యాయం చేసిందని, ఇది అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. బీసీలు ఓట్లు వేయకపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది కాదని, కాంగ్రెస్ మాయ మాటలు విన్న తెలంగాణ బీసీ సమాజం ఓట్లు వేశారని కోట్లు వేసినందుకు బీసీల గొంతును సర్వే పేరుతో కోశారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ కమిటీ సైతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలు బీసీలు ఎస్టీలు కలిపి 93% ఉన్నారని వారు రిపోర్ట్ ఇచ్చారని ఆయన అన్నారు. 2011లో నేషనల్ శాంపుల్ సర్వేగానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎస్‌కేఎస్ సర్వే ద్వారా తెలంగాణలో ఎస్సీ ఎస్టీ బీసీలు 93 శాతం ఉన్నారని, అందులో బీసీలే 56% పైగా ఉన్నారని సర్వేలో తేలిందని అన్నారు. పది సంవత్సరాల తర్వాత బీసీ జనాభాను సర్వే పేరుతో తగ్గించి ప్రభుత్వం చూపించిందని ఇది బీసీలకు తీరని అన్యాయమని ఆయన అన్నారు. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు అయినప్పటినుంచి మొదటి నుంచి చెబుతున్నామని, సర్వే క్షేత్రస్థాయిలో సమగ్రంగా జరవాలని, కరెక్ట్ రిజల్ట్ ఉండదని, మొదటి నుంచి తాము నెత్తిన నోరు పెట్టుకుని చెబుతున్న ఈ ప్రభుత్వం వినకుండా ప్లానింగ్ కమిషన్ ద్వారా ఎన్ని మరేటర్స్ కి సరైన శిక్షణ లేకుండా మధ్యాహ్నం తర్వాత ఊర్లలో ప్రజలు ఇంటి పట్ల లేనప్పుడు సర్వే చేశారని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో కూడా సమగ్ర సర్వే జరగలేదని ఎంతోమంది చెబుతున్నారని అన్నారు. సర్వేలో అనేక రకాల ప్రశ్నలు ఆర్థికపరమైన అంశాలు ఆధార్ పాన్ కార్డు అనేక విషయాలు అడగడం ద్వారా ప్రజలు అందులో పాల్గొనలేదని అన్నారు. ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకపోవడంతో ప్రభుత్వం పై కోపంగా ఉన్న ప్రజలు తమ వివరాలు ఎందుకివ్వాలని, తమకు అనేక హామీలు ఇచ్చారని, నెరవేర్చలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తూతూ మంత్రం తుమ్మకాయ మంత్రం లాగా సర్వేను ముగించి బీసీలను 46 శాతమే అని చెప్పడం దీంట్లో ఆధిపత్య కులాల కుట్ర కోణం ఉన్నదని బీసీలను కావాలనే తక్కువ చేసి చూపించే ప్రయత్నం జరిగిందని ఆయన అన్నారు. గత సంవత్సర కాలం నుండి ఎలక్షన్లు నిర్వహించకుండా బీసీ నాయకులను సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీలు కాకుండా ఈ ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆయన అన్నారు. 10% కు తక్కువగా ఉన్న ఓసి జనానికి అందులో వెనుకబడిన వర్గాలు మూడు పర్సెంట్ కూడా ఉండనటువంటి వర్గాలకు 10% ఈ డబ్ల్యూ స్ రిజర్వేషన్ నిలపటానికి ఈ సర్వే ఓసి వర్గాలను 15% పైగా ఉన్నదని చెప్పడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నించిందని. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం జరిగిన తప్పిదాలను గమనించి మరొకసారి కొన్నిరోజులు ఎక్స్టెన్షన్ చేసి ప్రత్యేక సర్వే జరిపించాలని డిమాండ్ చేశారు. ఏదేమైనా ఎలక్షన్‌లో వాగ్దానం చేసిన విధంగా చట్టపరంగా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు తగ్గిస్తే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ సమాజం తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

## మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు

- ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది
- హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్




**హైదరాబాద్, ఫిబ్రవరి4 (జనంసాక్షి) :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగుతుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫోటో ఇంకా రాలేదు" అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫోటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

## మరోసారి పోలీసులను ఆశ్రయించిన నటి లావణ్య



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** నార్సింగి పోలీస్ స్టేషన్‌ను సినీ నటి లావణ్య మరోసారి ఆశ్రయించారు. బిగ్ బాస్ ఫేమ్ ఆర్జే శేఖర్ బాషాపై ఆమె ఫిర్యాదు చేశారు. మస్తాన్ సాయి, శేఖర్ బాషా తనను డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు కుట్ర చేశారంటూ ఆమె కంప్లైంట్ ఇచ్చారు. ఈ మేరకు ఆధారాలను సైతం ఆమె పోలీసులకు సమర్పించారు. మస్తాన్ సాయి, శేఖర్ బాషాకు సంబంధించిన ఆడియోలను పోలీసులకు లావణ్య ఇచ్చారు. తనతోపాటు మరో యువతిని సైతం డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు వారిద్దరూ ప్రయత్నించారని లావణ్య ఫిర్యాదులో పేర్కొన్నారు.

## చెరువులో పడి మత్స్యకారుడు మృతి



**రేగొండ, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు చెరువులో పడి మత్స్యకారుడు మృతి చెందిన ఘటన మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోళ్ల మల్లయ్య (60) తన వృత్తిలో భాగంగా మధ్యాహ్నం చేపల వేటకు గ్రామ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో చేపల కోసం వేసిన వలలో మల్లయ్య పడి ఊపిరి ఆడగ మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్.సందీప్ కుమార్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
5 ఫిబ్రవరి 2025
తెలంగాణ

## శిలాజ ఇంధనాలు విచ్చలవిడి వాడకమే
# వాతావరణ వేడికి కారణం!



ఏం సంగతి శిలాజ ఇంధనాల నుండి తక్కువ కార్బన్ శక్తి వనరులకు దూరంగా ఉండాలి. ఈ మూలాలు శిలాజ ఇంధనాల కంటే చౌకగా ఉంటే ఈ ట్రాన్-సిషన్ చాలా సులభం. హెూ-వెవర్, శిలాజ ఇంధనాలు తరచూ సబ్సిస్-డ్రాయింగ్ చేయబడతాయి, ఇది స్వల్పకాలిక ఆర్థిక ప్రోత్సాహకాలను తగ్గిస్తుంది.ఎందుకంటే సబ్సిడీలను వివిధ మార్గాల్లో విడదీయవచ్చు, వినియోగం, స్పష్టమైన, ఇంప్లి-సిట్ వ్యక్తులు ఈ ప్రశ్నకు వేర్వేరు సంఖ్యలను కోట్ చేయవచ్చు, వందల బిలియన్ల యు.ఎస్. డాలర్ల నుండి 7 ట్రిలియన్ డాలర్ల వరకు ఉంటుంది.స్పష్టమైన రాయితీలతో ప్రారంభిద్దాం: గుడ్ మార్నింగ్ శిలాజ ఇంధనాలను చౌకగా చేయడానికి ప్రభుత్వ చెల్లింపులు.ఈ చెల్లింపులు శిలాజ ఇంధన ఉత్పత్తిదారుల వైపుకు వెళ్ళవచ్చు, తద్వారా మాజీ-ట్రాక్షన్, శుద్ధి వ్యయం తక్కువగా ఉంటుంది ('ఉత్పత్తి సబ్సిడీలు' అని పిలుస్తారు) లేదా వినియోగదారులకు వారు మార్కెట్ ధర కంటే చౌకగా సిల్ ఇంధనాలను కొనుగోలు చేయవచ్చు (వినియోగ సబ్సి-డైస్ అని పిలుస్తారు). శిలాజ ఇంధనాల కోసం గ్లోబల్ స్పష్టమైన రాయితీలు 2022లో సుమారు 1.5 ట్రిలియన్లు. ఇది రష్యా లేదా ఆస్ట్రేలియా వంటి దేశాల మొత్తం జిడిపికి సమానంగా ఉంటుంది.

ఈ స్పష్టమైన రాయితీలలో 80% వినియోగదారులకు మిగిలినవి శిలాజ ఇంధన ఉత్పత్తికి వెళ్ళాయి. 2022 లో గ్లోబల్ సబ్సిడీలు పెరిగాయి, ఎందుకంటే రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడం వల్ల శక్తి ధర పెరిగింది. వినియోగ రాయితీలు 2021 నుండి 2022 కు సుమారు రెట్టింపు అయ్యాయి , 2023 లో వారి మునుపటి స్థాయికి తిరిగి వచ్చాయి.

2022లో, గ్యాస్ ధర 400%వరకు పెరిగింది. గ్యాస్ విద్యుత్తుపై ధర టోపీని ఉంచడం వంటి వినియోగదారుల కు మద్దతు ఇవ్వడానికి దేశాలు చానిజంలను అమలు చేశాయి. ఇప్పుడు, ఈ డబ్బు ఇంధనాలకు సబ్సిడీ ఇచ్చే దిశగా ఉంది. కానీ పేరు హించినట్లుగా ఇది 'స్పష్టమైన' సబ్సిడీ కాదుబీ గవర్నమెంట్ల దృష్టి గృహాలు ,వ్యాపారాలకు శక్తిని భరించటం,ప్రత్యేకంగా శిలాజ ఇంధనాలు కాదు. చౌకగా, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ ఇంధన వనరు లు లేకుండా ఈ రాయితీలను తీసివేయడం కొన్ని గృహాలను ఇంధన పేదరికంలోకి నెట్టివేస్తుంది.

ఇప్పటివరకు, మేము ప్రపంచ స్థాయిలో ఉప-లక్షణాలపై దృష్టి సారించాము, కాని దేశాల మధ్య భారీ తేడాలు ఉన్నాయి. మ్యాప్ 2లో, మీరు ప్రతి వ్యక్తికి శిలాజ ఇంధన రాయితీల స్థాయిని చూడవచ్చు. ఇందులో ప్రొడక్షన్, వినియోగ సబ్సి-డైస్ ఉన్నాయి, ఇది శక్తి సంక్షోభానికి ముందు 2021 కొరకు చూపబడింది.

ఆశ్చర్యకరంగా, అతిపెద్ద రాయితీలు ఇచ్చిన దేశాలు పెద్ద శిలాజ ఇంధన ఉత్పత్తిదారులు. ప్రధాన చమురు ఉత్పత్తిదారులు, సౌదీ అరా-బియా, తుర్క్మెనిస్తాన్, లిబియా మరియు అల్-గెరియా, శిలాజ ఇంధన ఉత్పత్తికి తోడ్పడటానికి వ్యక్తికి 500 (కొన్నిసార్లు 1,000 కంటే ఎక్కువ) ఖర్చు చేశారు. ఈ రాయితీలు జిడిపిలో 10% కంటే ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తాయి. ఐరోపా, ఉత్తర మరియు దక్షిణ అమెరికా మరియు తూర్పు ఆసియాలోని దేశాలు సాధారణంగా వ్యక్తికి 100 కంటే తక్కువ, ఆఫ్రికా, దక్షిణ ఆసియాలో, ఇది 20 కన్నా తక్కువ మరియు సున్నాకి దగ్గరగా కొన్ని సార్లు. భారతదేశం కోసం, ఈ మొత్తం 2021లో 3, ఇది 2015లో 9 నుండి తగ్గింది.

శిలాజ ఇంధనాల వైపు వెళ్ళే సబ్సిడీల మొత్తంగా కోట్ చేసిన టి ఆర్ 7 ట్రిలియన్ల మీరు విన్నాను. ఇది నేను ప్రారంభంలో పేర్కొన్న 1.5 ట్రిల్-సింహం కంటే నాలుగు రెట్లు ఎక్కువ. ఎందుకంటే ఇది శిలాజ ఇంధనాలను కాల్చే సామాజిక ఖర్చులను అవ్యక్త రాయితీలు కలిగి ఉంటుంది. మేము శిలాజ ఇంధనాలను కాల్చినప్పుడు, మేము స్థానిక ఎయిర్ పోల్-ల్యూషన్కు కారణమవుతాము, వాతావరణ మార్పులను నడిపిస్తాము.

చార్ట్ 3 7 ట్రిల్-లియోన్ బొమ్మను దాని భాగాలుగా విచ్ఛిన్నం చేస్తుంది. ఎక్స్-ప్లిసిట్ సబ్సిడీలలో (18%) కాన్-సిక్షన్ సబ్సిడీలు (14%), ఉత్పత్తి రాయితీలు (4%) , ఫో-రెగోన్ వ్యాట్ (5%) ఉన్నాయి. వాయు కాలుష్యం (30%), క్లి-మేట్ మార్పు (30%) , రహదారి వినియోగ ప్రభావాలు (17%) వంటి బాహ్యతల నుండి అవ్యక్త ఉప-డైస్ (77%) తలెత్తుతాయి. గ్రాఫిక్‌లోని ఒక విభాగం వివిధలను విలీనం చేస్తుంది, ఉత్పత్తిదారు/వినియోగ మద్దతును తగ్గించడం, పోలూ-టియోన్ లేదా కార్బన్ పన్నులను అమలు చేయడం మరియు రహదారి పన్నులు లేదా రద్దీ ధరలను ఉపయోగించడం వంటి రాయితీలను తగ్గించడం.

2.శిలాజ ఇంధనాల విచ్చలవిడి వాడకంతో కర్బన ఉద్గారాలు వెల్లువెత్తుతు న్నాయి. తత్ఫలితంగా భూఉపరితలంతో పాటు సాగరజలాలూ సలసల మంటున్నాయి. 1880లతో పోలిస్తే 2019-23 మధ్య సముద్రాలు 0.21 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా వేడెక్కాయి. భవిష్యత్తులో పరిస్థితులు ఇంకా విషమించనున్నాయన్న తాజా పరిశోధనాంశాలు కలవరపరుస్తు న్నాయి. కర్బన ఉద్గారాల్లో అధిక భాగాన్ని సంద్రాలే శోషించుకుంటాయి. అవి ఉష్ణతాపానికి లోనైతే బీకర తుపానులు విరుచుకుపడతాయి. రుతుపవనాలు గతితప్పి కోట్లాది జీవితాలు అల్లకల్లోలమవుతాయి. ఏడున్నర వేల కిలోమీటర్లకు పైగా తీరం, విపరీతమైన జనసాంద్రత కలిగిన ఇండియా వంటి దేశాలు మరింతగా నష్టపోతాయి, వాతావరణ మార్పులతో ఇప్పటికే సముద్ర మట్టాలు పెరిగి చాలా తీర ప్రాంతాలు ముంపు ముప్పును ఎదుర్కొంటున్నాయి. సముద్రపు నీరు చొచ్చుకొచ్చి ఎన్నో చోట్ల భూగర్భజలాలు ఉప్పుకకమవుతున్నాయి. పంట భూములు నాశనమవుతున్నాయి. కర్బన ఉద్గారాలను తగ్గించకపోతే- మానవాళి భారీ మూల్యం చెల్లించు 'కోవాల్సి వస్తుందన్నది వాస్తవం!

పుణెలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రోపికల్ మిటియరాలజీ (ఐఐటీఎం), ఇతర అంతర్జాతీయ సంస్థల పరిశీలనల ప్రకారం 1950-2020 మధ్య హిందూ మహాసముద్ర ఉష్ణోగ్రత 12 డిగ్రీల సెల్సియస్ మేర పెరిగింది. 2020-2100 నడుమ అది 17-3.8 డిగ్రీల సెల్సియస్కు చేరుకోవచ్చని అంచనా. దానివల్ల తుపానుల తీవ్రత పెరుగుతుంది. సాగర జీవవైవిధ్యం చిన్నాభిన్నమవుతుంది. ఉష్ణోగ్రతలు కట్టుతప్పడం వల్ల గతంతో పోలిస్తే అరేబియా తీర ప్రదేశాలూ సైక్లోన్లతో సతమతమవుతున్నాయి. పర్యావరణానికి హానిచేస్తున్న మానవుడి దుశ్చర్యల మూలంగానే మాడు పగలగొట్టే ఎండలు, బెంబేలెత్తించే చలిగాలులు, కుండపోత వానలు, వరదలు వంటివి కోరలు చాస్తున్నాయి. ఇలాంటి ప్రకృతి విపత్తులన్నీ కలిసి నిరుడు తొలి తొమ్మిది నెలల్లోనే దేశీయంగా మూడు వేల మందిని పొట్టనపెట్టుకున్నాయి. 32 లక్షల హెక్టార్లలో పంటలను పాడుచేశాయి. వాతావరణ మార్పులు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది చిన్నారుల చదువులకు ఆటంకం కలిగిస్తూ, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నట్లు యునిసెఫ్ ఇటీవల ఆందోళన వ్యక్తంచేసింది. ప్రకృతి ఉత్పాతాల విపరిణామాల విస్తృతికి ఇదో నిదర్శనం!

కర్బన ఉద్గారాల పాతకంలో సింహభాగం వాటా సంపన్న రాజ్యాలదే. వాటి దుష్పరిణామాలకు బలిపశువులవుతోంది మాత్రం పేద, మధ్యాదాయ దేశాలే. ఈ క్రమంలో ఈ శతాబ్దం చివరి నాటికి భూతాపంలో పెరుగుదలను 15 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేయాలన్న పారిస్ ఒప్పందం- ధనిక దేశాలపై గురుతర బాధ్యత మోపింది వాతావరణ మార్పులను నియంత్రించేందుకు వర్ధమాన రాజ్యాలకు అవి నిధులు సమకూర్చాలని తీర్మానించింది. అమెరికా అధ్యక్షుడిగా తన తొలి జమానాలో క్లైమేట్ ఫైనాన్స్క డొనాల్డ్ ట్రంప్ మొండి చెయ్యి చూపించారు. ఈ దఫా కూడా పారిస్ కట్టుబాటును కాలదన్నారు. వాతావరణ మార్పులను బూటకాలుగా ఆయన కొట్టిపారేయడం- శాస్త్రవేత్తలూ పర్యావరణ ప్రేమికులను దిగ్భ్రాంతపరుస్తోంది. జీవావరణానికి ప్రాణాంతకమైన కర్బన ఉద్గారాల కట్టడిలో అంతర్జాతీయ కృషి పలుచన కాకుండా ఇండియా, చైనా, యూరోపియన్ దేశాలు జాగ్రత్త వహించాలి. ప్రపంచ జనాభాలో మూడో వంతు హిందూ మహాసముద్ర తీరంలోనే నివసిస్తోంది. అక్కడ భూ, సాగర ఉపరితల ఉష్ణోగ్రతలు అదుపు తప్పకుండా చూసుకోవడానికి ఆయా దేశాలు ఉమ్మడి కార్యాచరణను సిద్ధం చేసుకోవాలి. లేకపోతే భవిష్యత్తు వాతావరణ వేడితో ప్రాణకోటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉంటాయి. ప్రపంచాదినేతలు వాతావరణ సమతుల్యత ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం
సెల్ నెంబర్ : 9849577610

# హిందూ, ముస్లిం భాయి భాయి!



తూ హిందూ బనేగానా.. ముసల్మాన్ బనేగా.. ఇన్సాన్‌కి ఔలాద్ హై ఇన్సాన్ బనేగా!అనే మొహమ్మద్ రఫీ పాడిన దశాబ్దాల క్రితం పాటను అందులోని చరణాలను నిజం చేస్తూ, భారతదేశంలోని హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి లు, తమ ఐక్యత ను ఎన్నో సందర్భాలలో చాటడడం ద్వారా, పరస్పరం కష్టాల్లో ఉన్నపుడు ఆదుకోవడం ద్వారా సమాజం ముందు రుజువులను పెడుతున్నారు.సమాజంలో కులం, మతం అంటూ మూసుకుని పోయిన మతోన్మాద శక్తుల కండ్లు తెరిపిస్తున్నారు.అయినా భారతదేశంలోని రాజకీయాలు సమాజంను చీల్చి మనుషులను హిందూ, ముస్లింల పేరిట విడదీసి వాడుకుని తమ పబ్బం గడుపు కుంటున్నారు. గత నెల 29 న యూపీ లోని కుంభమేళ లో విఐపి ల రాకట ఇతర కారణాల వల్ల, జనం ఉరుకులు పరుగుల వల్ల చాలా మంది కింద పడిపోయి గాయాల పాలు అయ్యారు. 30 మంది దాకా ఊపిరి కోల్పోయారు.అప్పుడు భక్తుల అహాకారలు రోదనలు ఎవరు వినే పరిస్థితి లేదు. మృతుల సంఖ్యను 24 గంటలు దాటినా కూడ చెప్పే వారు లేరు, ఎక్కడికక్కడ కలిసి వచ్చిన వారు చెల్లా చెదురు అయ్యారు.

అలహాబాద్‌లో ముస్లింలు ఇండ్ల తలుపులు తెరిచారు!

ఇలాంటి పరిస్థితుల్లో అలహబాద్ ముస్లింలు హిందూ భక్తులను ఆదుకోడానికి వారికి షెల్టర్ ఇవ్వడానికి తమ ఇండ్ల తలుపులే కాదు మసీదుల దర్గాల, మదర్సల తలుపులు తెరిచేసారు.ఒక రకంగా చెప్పాలంటే వారిని తమ గుండెల్లో దాచుకోడానికి గుండెలు తెరిచారు.అందులో దాదాపు 25 వేల మందికి ఆశ్రయం కల్పించడమే కాదు మంచి నీళ్లు, భోజనం ఏర్పాట్లు చేసారు. గంగా,జమునా తెహజీబ్ ను వారక్కడ 'అభి జిందా హై! అని రుజువు చేసారు.

### కుంభమేళకు ముస్లింలు వెళ్లి ఉంటే!

కుంభ మేళాకు ముస్లింల ప్రవేశాన్ని నిషేదించిన నేపథ్యంలో అక్కడికి ముస్లింలు వెళ్ళలేదు! అక్కడికి ముస్లింలు వెళ్లి ఉంటే, ఆ అవకాశం కలిగి ఉంటే ఇంకేంది ముస్లిం లే అక్కడ కుంభ మేళాలో సంఘటనకు,భక్తుల మరణానికి కారణం అని, అనే వారు, గతంలో ఢిల్లీ లో మసీదు కు ఒక జల్సాలో పాల్గొన దానికి ముస్లింలు వస్తే, వాళ్ళ వాళ్లే కరోనా వచ్చిందని,కరోనను వారే తెచ్చారు,అని ఆరోపించి వారిని ఇబ్బంది పెట్టిన విషయం ఎలా మర్చిపోగలం! భారతదేశంలో మతోన్మాద బీజేపీ ఆర్ఎస్ఎస్,విశ్వ హిందూ పరిషద్,బజరంగ్ దళ్, లాంటి వాటికీ నేతలకు దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర పోరాటంలో పోరాడి ప్రాణాలు అర్పించిన, ముస్లిం లు దేశ సమగ్రత, ఐక్యత కోసం నేటికీ కుల, మతాలకు అతీతంగా బతుకుతున్న మెజారిటీ ప్రజలు కనిపించరు. అలహాబాద్‌లో కుంభమేళా కు వచ్చిన భక్తులు ఇబ్బంది పడినపుడు వారిని ఆదుకోడానికి తెరిచిన ముస్లింల ఇండ్ల తలుపులు, మసీదుల, మదర్సల తలుపులు, అక్కడ భక్తులు పొందిన ఆశ్రయం కనిపించదు! కనిపించలేదు!

### కండ్లుండి హృదయం ఉండి చూడలేని!

కండ్లుండి, హృదయం ఉండి చూసి ఉంటే సీఎం, పీఎంలు కనీసం అభినందించే వారు, ప్రస్తావన కూడ లేదు!మెయిన్ స్ట్రీమ్ మీడియాలో ఇంత పెద్ద విషయం కనిపించలేదు. ఒక్క వార్త లేదు. సోషల్ మీడియా ద్వారా విషయం వెలులోకి వచ్చింది. ఆశ్రయం పొందిన భక్తుల ప్రశంసలు కనిపించాయి. ముస్లిం ల తారీఫ్ బహుత్ జంకే! అనే విధంగా భక్తులు చేస్తూ! హిందూ, ముస్లిం భాయి, భాయి అంటూ అలహాబాద్ ముస్లిం సోదరులు నిరూపించారు అన్నారు!భారత్ అంటే ఇదే!సారే జహాన్ సే అచ్చా మేరా భారత్! మేరా భారత్ మహాన్!పెహ్లే ఇన్సాన్ హై హమ్! ముందు మనం మనుషులం! ఆ తర్వాతే కులమైన, మతమైన!

ఎండి. మునీర్,
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,


# అవినీతి పునాదులపై భావి భారతం

*ఇందుగలదందులేదని సందేహము వలదు*
*ఎందెందు వెదకి చూచిన అందందే గలదు*
*అవినీతి రక్కసి*
*ఇంతింతై వటుడింతయైనట్లు*
*రూపు దాల్చుతుంది మహమ్మారి*
*చూడగలేమేమో అవినీతి రహిత*
*రంగంబు భవిష్యత్తు యందు.*

అవినీతి అనేది దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని సమాజాలను ప్రభావితం చేసి వాటి అభివృద్ధిని క్షీణింపజేస్తున్నది. ఇది దేశ అభివృద్ధికి పట్టిన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలాగా తయారయ్యింది. అవినీతి అనేది విశ్వాసం, సమగ్రత, పురోగతిని దెబ్బతీస్తుంది. ఇది అసమానతని, అన్యాయాన్ని, సామాజిక అశాంతిని, కేవలం వ్యక్తిగత లాభాన్ని, అధికారం, వనరుల దుర్వినియో గాన్ని ప్రోత్సహించి, దేశ ప్రగతిని నిలువరిస్తుంది. దేశ ప్రగతి సాధనలో ప్రధాన పాత్ర పోషిస్తూ ప్రజా సేవా రంగాలుగా గుర్తింపును పొందిన విద్య, వైద్య మరియు రాజకీయ రంగాలు నేడు అవినీతి పునాదులపై తమ ఉనికిని చాటుకుంటున్నాయి.రేపటి భావి భారత భవిష్యత్తు ఈ అవినీతి పునాదుల మీదే నిర్మితం కాబోతుందా... అనే సందేహం కలుగుతుంది,ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంతో అవినీతి విడదీయలేనంతగా పెనవేసుకుపోయి తన ప్రభావాన్ని చూపెడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రజలను ముందుండి మంచి భవిష్యత్తు వైపు నడిపించవలసిన నాయకులు, ప్రజలను మరియు చట్టాలను పరిరక్షించవలసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు, " వైద్యో నారాయణో హరిః " అని కొనియాడబడే వైద్యులు, వేల కోట్లకు అధిపతులైన పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ముఖ్యంగా సామాజినికి విలువలు నేర్పవలసిన విద్యాలయాలు అవినీతి కోరల్లో చిక్కుకోవడం భావి భారతమంతా అవినీతిమయం కాబోతుందనే సంకేతానికి దారితీస్తుంది. పెద్ద పెద్ద డిగ్రీలు చదువుకోని సామాన్యుల లో కంటే, విశ్వవిద్యాలయాల్లో పెద్ద పెద్ద చదువులు చదువుకుని పెద్ద స్థాయి ఉద్యోగాల్లో ఉన్నవారిలోనే ఈ అవినీతి మూలాలు ఉండటం అందరిని ఆశ్చర్యపరిచే విషయం. ప్రస్తుతం అన్ని వృత్తులు లాగానే అవినీతి కూడా కొంత మందికి పూర్తిస్థాయి జీవనోపాధి వృత్తిగా మారుపోతుందంటేనే అర్థం చేసుకోవచ్చు సమాజంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో. అవినీతి అణిచివేతకు ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించినప్పటికీ వాటిని అమలు పరచడంలో పారదర్శకత లేకపోవడం వల్ల అవినీతి సమాజంలో రోజురోజుకు ఉగ్రరూపం దాలుస్తుంది. దేశ ప్రగతికి అడ్డంకిగా మారుతున్న ఈ అవినీతి కలుపు మొక్కను సమాజం నుంచి నిర్మూలించాలంటే ప్రజలు , సమాజంలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు పరస్పర సహకారంతో చిత్తశుద్ధితో కలిసి పని చేయాలి. నైతిక విలువలను విస్మరిస్తే, దేనినైనా చాలా సులభంగా సాధించవచ్చు మరియు చాలా వేగంగా అభివృద్ధి చెందవచ్చు. కానీ, ఏదో ఒక రోజు అవినీతిగా సంపాదించిన సంపద కంటే కొన్ని రెట్లు విలువైన పరువు ప్రతిష్టలు నడిరోడ్డులో నిట్ట నిలువుగా కూలి, కుటుంబ సభ్యుల ముందు, స్నేహితుల ముందు,సమాజం ముందు దోషులుగా నిలబడవలసిన పరిస్థితి వస్తుంది. అందుకే, అక్రమార్జనతో ... **తస్మాత్ జాగ్రత్త.**

నసుబోలు రాజశేఖర్,
తాడేపల్లిగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా,

# 2021 సవరణ పెన్షన్ వస్తలేదు!




11 వేతన ఒప్పందం ద్వారా పెరిగిన సవరణ పెన్షన్, వాటి బకాయిలు బొగ్గు గని కార్మికులకు రావడం లేదు. ఇంతవరకు రాలేదు. అసలే కరువు లో అధిక మాసం ను ఎదురుకుంటున్న రిటైర్డ్ కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. ధరలు ఆకాశాన్ని అంటే విధంగా పెరిగి పోయాయి. ఏది కొందమన్నా పిరమే, అయి పాయె, తిను బండారాల మీద కూడ జిఎస్టీ మోతె నాయే! పదవీ విరమణ గావించిన రిటైర్డ్ కార్మికులు, ఇతర సంస్థల ఉద్యోగాలు చేసి పదవీ విరమణ చేసిన రిటైర్డ్ ఉద్యోగులకు జీఎస్టీ నుంచి ఏమైనా మినహాయింపు ఉందా? లేదు కదా! అందుకే వారికి న్యాయంగా రావాల్సిన ఇవ్వాల్సిన పెన్షన్, సవరణ పెన్షన్, దాని బకాయిలు ఇస్తే కొంత అయినా తమ అవసరాలకు ఉపయోగపడుతాయి అంటు న్నారు, రిటైర్డ్ కార్మికులు, పాత పెన్షన్ నెలకు 1000 రూపాయలు కూడ లభించని వారి పెన్షన్ పెంపు ప్రహసం అవుతున్నది.కేసులు వాయిదాలలో ఉన్నాయి. ఇక పీఎఫ్ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశాల్లోను, పక్కా నిర్ణయా లు లేవు, కనీసం విషయం మీద ఎవరికీ పట్టింపు లేదు! పాత పెన్షనర్ల పరిస్థితి కడు దీనంగా ఉంది.

### లైవ్ సర్టిఫికెట్ ఇచ్చినా పెన్షన్ వస్తలేదు!

చాలా మందికి లైవ్ సర్టిఫికెట్‌లు సమర్పించినప్పటికీ 10 నెలల నుంచి పెన్షన్ రాని వాళ్లు ఉన్నారు. ఇది సరిగా లేదు, అది సరిగా లేదు అంటూ, కమిషనర్‌ల కిరికిరి ఒకటి, పెన్షన్ రావడం లేదని పిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడం లేదు!ఇలా పెన్షన్ రాని కుటుంబాలు ఆందోళన పడుతున్నాయి. ఇలాంటి విషయాలు చూడడానికి సింగరేణి నుంచి అన్ని కమిషనర్ కార్యాలయాల్లో ఎవనైనా ఒక భాద్యుడిని ఉంచాలి. ఒక ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలి!ఈ సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి.

### సింగరేణి సీఎండీ దృష్టి సారించాలి!

2021, జులై, (11వ వేతన ఒప్పందం) నుంచి రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన సవరణ పెన్షన్, దాని బకాయిల విషయం లో సింగరేణి సీఎండీ ఎన్. బలరాం దృష్టి సారించాలి. తమకు న్యాయం చేయాలి అంటూ వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే లైవ్ సర్టి ఫికెట్ లు సబ్మిట్ చేసినా పెన్షన్ రాని వారి విషయం లో కూడ సీఎండీ దృష్టి పెట్టాలి.కాగా సింగిల్ పెన్షనర్స్ (భర్త చనిపోయి, బతికి ఉన్న భార్య) ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల భార్య ల కు సింగరేణి లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి. సిఆర్ఎమ్మెస్ కార్డు కు సంబంధించి కొత్తగా కార్డు కోసం 60 వేల రూపాయలు కాకుండా, సగం అంటే 30 వేల రూపాయలు మాత్రమే తీసుకుని కార్డు ఇవ్వాలి!అలా మానవీయ కోణం లో నిర్ణయం తీసుకోవాలి. రిటైర్డ్ కార్మికుల దీన పరిస్థితి ప్రాక్టికల్ గా నేను చూస్తున్నాను, కొన్ని కుటుంబాల్లో తండ్రి ఉద్యోగం (డిపెండెంట్) చేస్తున్న కొడుకులు కూడ తల్లి, తండ్రుల ఆలనా, పాలనా చూడడం లేదు! వారి ఆసుపత్రి ఖర్చులు భరించడానికి సిద్ధంగా లేరు.అలాంటి వారి పరిస్థితి చాలా దీనంగా ఉన్నది. ఇలాంటి భార్య, భర్తల్లో ఎవరో ఒకరు చనిపోయి, ఒంటరి గా మిగులుతే వారి పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉన్నది, అందుకే మానవీయ కోణంలో సీఎండీ బలరాం జీ!ఆలోచించి వారి వైద్యం విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

### ఒంటరి మహిళలకు సగం డబ్బులు తీసుకోండి!

ఒంటరి రిటైర్డ్ కార్మికుడి భార్యలకు 30 వేలు తీసుకుని సీపీఆర్ ఎమ్మెస్ కార్డు ఇవ్వాలి!బలరాం జీ! మీ ప్రతీ నిర్ణయం మానవవీయ కోణం లో ఉంటుంది!ఈ విషయం లోను మీ దృష్టి కోసం ప్రత్యేక విజ్ఞప్తి!మొత్తంగా సీపీఆర్ఎమ్మెఎస్ కార్డు కు ఒక అవకాశం ఇచ్చి 40 వేలు ఉన్న దాన్ని 60 వేలు కట్టాలని సర్కులర్ వచ్చింది. 40 వేలు కట్టలేకే చాలా మంది గతంలో కార్డు తీసుకోలేదు! ఇప్పుడు 60 వేలు అంటున్నారు!గతం లో మాదిరే 40 వేల కు తగ్గించడానికి యూనియన్ నాయకులు ప్రయత్నాలు చేయాలి!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

### చేతన



ఉచితాల ఊసులు
ఊటలా ప్రసంగాలు
ఊరిస్తున్నాయి
ఓటరు ఉచితాల
వలలో చిక్కాలని

కాసుల బాసులు
అధికార వారసులు
డాబు దర్పంతో
తూగుటుయ్యాలలూగే
రకరకాల మదగజాల ధ్వజాల
ఊరేగింపులు...

సామాన్యుడి ప్రగతి
రథసారథులు కావాలి
అంటూ
కల్ల బొల్లి మాటలు
స్వేచ్ఛా చేపల పై ఆశల వల
రాచకూటములు...
ఓటు ఎవరికి జరుగుబాటు
ఓటు ఎవరికి గెలుపు బాట
చేతనలోకి ఓటరు రావాలి
సగటు మనిషి ఆకలి తీరాలి

రేడియమ్
9291527757

# రూపాయి పతనాన్ని ఆపలేమా..!



అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి మారకపు విలువ భారీగా పతనం అవుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయి విలువ ఆల్ టైం కనిష్టానికి పడిపోయి,రూ: 87.29 క్షీణించి సోమవారం పాతాళానికి పడిపోయింది.ఇంతే కాదు రూపాయి పతనం ఇంకా ఉందనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ ప్రభావం ఇప్పటికే వివిధ రంగాలపై కనిపిస్తుంది. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు ఖర్చులు నిమిత్తం గతంలో కంటే అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తుంది, తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర మదుపర్ల సంపద ఆవిరి అయిపోతుంది. దిగుమతులు ఖరీదైపోతున్నాయి, ఈ పరిస్థితి ఎంత కాలం ఉంటుందనే విషయాన్ని ఆర్థిక నిపుణులు అంచనా వేయలేకపోతున్నారు. అమెరికా అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే ట్రంప్ ప్రకటిస్తున్న నిర్ణయాలు,విధానాల వల్ల డాలర్ ఇంకా బలపడి వర్ధమాన దేశాల కరెన్సీలు బలహీనపడే పరిస్థితి ఉందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర పెరుగుతుంది. దీనివల్ల దిగుమతులు భారం అధికమై దేశానికి ఆర్థిక లోటు తీవ్రమౌతుంది. రూపాయి విలువ క్షీణించడానికి మరో కారణం ఆర్థిక పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి ఉద్యోగాల్లో కోత, సరుకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లుఎదురు అవుతున్నాయి. ఇవన్నీ రూపాయి విలువపడిపోవడానికి దోహదపడుతున్నాయి. అమెరికా డాలర్ విలువ రూపాయితో పోల్చితే ఈ సంవత్సరానికి 90కి వరకు చేరిన ఆశ్చర్య పడాల్సింది లేదని నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారం అని నిపుణులు సూచిస్తున్నారు. రూపాయి బలపడినప్పుడే ఇబ్బందులు తగ్గుతా యని, ధరల్లో స్థిరత్వం సాధించవచ్చని వివరిస్తున్నారు.

### రూపాయి పతనం:

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లో రూపాయి విలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ట (క్షీణ) దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్ తో పోలిస్తే 87.29 కనిష్ట స్థాయికి దిగజారింది. "రూపాయి పతనం గత పది ఏళ్లలో మారకపు విలువ ఎంతగా తగ్గిందంటే?" ఇలా.. 2015- 66.15/ 2016-67.93/2017-63.87/2018-69.77/,2019-71.38 / 2020-73.07/ 2021 -74.34/ 2022-82.74/ 2023-83.21/2024/ 84.70/ డిసెంబర్ 3 దాక. ఆధారం లోకసభలో కేంద్రం వెల్లడించిన వివరాలు.

తాజాగా..3,జనవరి,2025న,రూ:87.29పాతాళానికి దిగజారింది రూపాయి పతనానికి కారణాలు : ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం.. కరెంటు ఖాతా లోటులిముడి చమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ మరియు దేశీయంగా ఆర్థిక క్రమశిక్షణ లేమి. లిదుబారా పెరిగిపోవడం. ఎగుమతులు పెంచి, దిగుబతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది.మన దేశ జనాభా లో 60శాతం,35 ఏళ్ల లోపు వారే. ఈ యువశక్తిని మరియు జనాభాలో సగభాగమైన మహిళా శక్తిని నిపుణ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించబడాలి. అలా దేశ ఉత్పాదక శక్తి పెంచుకోవడం వల్ల ప్రగతికి దారులు పడతాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందన్న సర్కారీ ప్రచారంతోడు జీడీపీ మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నింపాలి. అంటే ఉపాధి సహిత అభివృద్ధి జరగాలి. మన దేశం వ్యవసాయ ఆధారిత జనాభా60శాతంకు పైగా ఉంటారు.అందువల్ల వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో సంపన్న దేశాలతో పోటీపడి అభివృద్ధిని సాధించాలి.అతి ప్రధానంగా దిగుమతులపై దృష్టి సారించి,

ఆయా దిగుమతుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించి ఎగుమతులు చేసే స్థాయికి చేరుకునే విధానాలు రూపొందించాలి. మన దేశంలో అవినీతి, నిర్లక్ష్యం సమూలంగా నిర్మూలించబడాలి. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చేస్తూ, సమంగా పంచబడినప్పుడే సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుంది. అలాంటి చిత్తశుద్ధితో కూడిన విధానాలు అమలు చేయాలి. ప్రజాస్వామ్య దేశంలో బహుళ పార్టీల పాలన విధానంలో అధికార దాహంతో దేశ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఓటు బ్యాంకు పథకాలకు చరమగీతం పాడాలి. దేశ ఆర్థిక వ్యవస్థ మూలాలకు అనుగుణంగా రూపాయి దాని వాస్తవ స్థాయిని చేరుకునుటకు రాజకీయంగా చిత్తశుద్ధితో వ్యవ స్థీకృత సంస్కరణలను నిర్ణయాలతో రూపాయి పతనాన్ని కట్టడి చేయాలి. అమెరికా ఒంటెద్దు పోకూడతో అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి దారి తీసే నిర్ణయాలకు తలూ పరాదు. దేశీయంగా అంతర్జాతీయంగా స్వయం సమృద్ధిని సాధించాలి.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు వరంగల్
ఫోన్: 9573666650.

# గ్రామీణ మహిళలు జాతీయస్థాయి వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- నా తరపున మార్కెటింగ్ కోసం అవసరమైన మద్దతు
- మినీ సరస్ ఫెయిర్ 2025 ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నలగొండ బ్యూరో, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** గ్రామీణ స్వయం సహాయ సంఘాల మహిళలు జాతీయ స్థాయి వ్యాపార వెత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన మద్దతు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం సహాయ మహిళా సంఘాలు తయారు చేసిన చేనేత,హస్త కళల, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన 'మిని సరస్ ఫెయిర్ 2025' ఆమె ప్రారంభించారు.అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.రాష్ట్రంలో తొలిసారి నల్గొండ లో ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా సంఘాల కోసం సరస్ ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల్ని సోషల్ మీడియా, అమెజాన్ లాంటి ఆన్ లైన్ మార్కెట్లో కూడా మార్కెటింగ్ చేయాలని సూచించారు.చిన్న స్థాయిలో ప్రారంభమైన అనేక సంస్థలు ఆ తర్వాత నాణ్యత, మార్కెటింగ్ తో పెద్ద కార్పొరేట్ కంపెనీలుగా ఎదిగాయని జిల్లా కలెక్టర్ ఉదాహరణలతో తెలియజేశారు. అందుకోసం అవసరమైన అన్ని రకాల మద్దతు జిల్లా యంత్రాంగం నుంచి ఉంటుందని హామీ ఇచ్చారు. సాధారణ ప్రజలతోపాటు ప్రభుత్వ సిబ్బంది, అధికారులు కూడా మినీ సరస్ సందర్శించి ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాల ఉత్పత్తులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రదర్శనలో ఉన్న స్టాళ్లను సందర్శించి వివారాలు అడగడంతో పాటు ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాల ప్రతినిధులను ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ పిడబ్ల్యు,జాన్సన్ మాట్లాడుతూ తెలంగాణలో నల్గొండ జిల్లా గ్రామీణ మహిళా సంఘాలు అభివృద్ధిలో ముందు ఉన్నాయని కొనియాడారు.రాష్ట్ర స్థాయిలో మాత్రమే నిర్వహించే సరస్ ప్రదర్శనను తొలిసారి నల్గొండ లో ఏర్పాటు చేయడం పట్ల ఆయన జిల్లా అధికారులను అభినందించారు.కార్యక్రమంలో కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు జి. కోటేశ్వర రావు,జిల్లా అటవీ అధికారి రాజశేఖర్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణ వేణి,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎన్.పద్మ, పరిశ్రమల శాఖ జీఎం వి.కోటేశ్వర రావు,జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

### ఈ నెల 8 వరకు సరస్ ప్రదర్శన...

గ్రామీణ మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన ఈ నెల 8 వ వరకు నల్గొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కొనసాగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు.ప్రతి రోజూ ఉదయం 9.30 నుంచి రాత్రి 9.30 వరకు ప్రదర్శన ఉంటుందని వెల్లడించారు.వందకు పైగా స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.ప్రతి రోజూ సాయంత్రం సందర్శకుల కోసం కళా ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరాశ్రయులకు వరం



- టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

**శివ్వంపేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి సహాయనిధి లక్షలాదిమంది నిరుపేద నిరాశ్రయులకు వరంలా మారిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం బిమ్లాతాండ గ్రామ పంచాయతీకి చెందిన గుగులోతు మాలి, కేతావత్ జూమ్లి, కేతావత్ దుర్గమ్మ లకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తాల సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం వారు అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎంతోమంది అభాగ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ దవాఖానాలలో ఉన్నత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, దుర్గ్యానాయక్, కమలయ్యగారి వెంకటేష్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటాం

- బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**సదాశివపేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** నిరుద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. మంగళవారం సదాశివపేటలో ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఉపాధ్యాయులను కలిసి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుకు సహకరించాలని కోరారు. అనంతరం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే నిరుద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎస్సార్ ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక సేవలు అందిస్తున్న వ్యక్తి అంజిరెడ్డి అని, స్థానికంగా ఉండే వ్యక్తిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే, కోవూరి సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, బిజెపి మండల అధ్యక్షుడు ఆదిత్య, నాయకులు శ్రీనివాస్, శివలింగం, శ్రీశైలం, అంబదాస్, శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగర వేయడం ఖాయం అని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ అన్నారు.మంగళవారం హుస్నాబాద్ మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అలాగే ఎన్నికల్లో ఒకరికి సర్పంచ్‌గా అవకాశం వస్తే మరొకరికి ఎంపీటీసీగా అవకాశం ఉంటుందని మరొకరికి పార్టీ పదవులలో న్యాయం జరుగుతుంది కాబట్టి అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మహ్మదపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, బొల్లి తిరుపతిలు కూచనపల్లి గ్రామానికి చెందిన గూల్ల చంద్రమౌళి ఇతరులు వివిధ పార్టీలనుండి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చారకొండలో బైపాస్ 167వ రహదారి నిర్మాణానికి 29 ఇండ్లు కూల్చివేత

- ఇళ్లు కూల్చి వేయవద్దని అధికారులను అడ్డున్న నిర్వాసితులు
- చారకొండలో భారీగా మోహరించిన పోలీసులు





**చారకొండ, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** జడ్చర్ల-కోదాడ 167వ జాతీయ రహదారిలో భాగంగా చారకొండ నుంచి మర్రిపల్లి వరకు 2 కిలో మీటర్ల మేర నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డు పనులకు మంగళవారం కల్వకుర్తి డీఎస్పీ వెంటేశ్వర్లు, ఆర్టీవో శ్రీనుల ఆధ్వర్యలో పోలీసు బలగాల నడుమ పేదలు కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను ఎక్కవేటర్లతో నేల మట్టం చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డునే విస్తరించాలని ఎన్నోసార్లు నిర్వసితులు, ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ఆదికారం యంత్రంగం పట్టించుకోలేదు. బైపాస్ రోడ్డు నిర్మాణంలో 29 ఇళ్లతో పాటు మర్రిపల్లిలోని ప్రహారీ, వ్యవసాయ భూములు, ఖాళీ ప్లాట్లు పోతున్నాయి. ఏళ్ల తరువాత తమకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా హఠత్తుగా పోలీసుల బలగాలతో అధికారులు వచ్చి తమ ఇళ్లను కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇళ్లను కళ్లముందే కూల్చి వేయడంతో కన్నీరు మున్నీరు అయ్యారు. తన ఇంటిని కూల్పోద్దని బాధితురాలు గిరిజమ్మతో పాటు ఆమె ఇద్దరు కూతుళ్లను బలవంతగా పోలీసులు అరెస్టుచేసి పోలీస్ వ్యానులో ఎక్కించి వెల్దండ పోలీస్ స్టేషన్ కు తరలించిన అనంతరం ఆమె ఇంటిని కూల్చి వేశారు. బాధిత కుటుంబాల ఇళ్లలోని సమాన్లను పీఏసీఎస్ గోదాం, రైతు వేదికకు తరలించారు. దీంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో రోడ్డు పాలు అయ్యారు. ప్రభుత్వం తమకు ప్రత్యామ్మయం చూపకుండానే ఇళ్లను కూల్చి వేయడం ఎంత వరకు సమంజసం అని మండిపడ్డారు. బాదితురాలు యాదమ్మ ఇళ్లును కూల్చి వేస్తున్న సమయంలో స్పృహతప్పి కింద పడిపోవడంతో వెంటనే వైద్యసిబ్బంది వచ్చి చికిత్స చేశారు. తమకు ఇచ్చిన నష్టపరిహారంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ కూడా ఇంటి జాగ కూడా రాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉద్రికత్త నడుమ అధికారులు ఇళ్ల కూల్చివేతను పూర్తి చేశారు. కూల్చివేత సమయంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ ఐశంషోద్దీన్ లు బారి బందోబస్తు ఏర్పాటు చేశారు. కూల్చివేత కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్రానేసేన్, మండల వైద్యాధికారి డాక్టర్ మంజుభార్గవి, ఎన్ హెచ్ డీఈఈ రమేష్ ఆర్అండ్ బీ ఏఈఈ కరుణాకర్, విద్యుత్ ఏఈ జానకిరాంనాయక్, డిప్యూటి తహసీల్దార్ విద్యాదరిరెడ్డి, సినియర్ అసిస్టెంట్ శ్రీను, ఆరఐ భరత్, కల్వకుర్తి డివిజన్ ఆర్ ఐలు, జూనియర్ అసిసెంటంట్లు, ఫైర్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర లు తదితరులు పాల్గొన్నారు.

# 'పది' విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- హెచ్‌ఎం, వార్డెన్‌కు సూచించిన ఐటీడీఏ పీవో రాహుల్



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులపై హెచ్‌ఎం, వార్డెన్, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక దృష్టి సారించి రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా చొరవ చూపాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలో బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, తరగతిగదులు అపరిశుభ్రంగా ఉండటం, సైన్యాబ్ నిర్వహణ తీరుపై హెచ్‌ఎంపై పీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. పది విద్యార్థులతో సమావేశమై పాఠశాలలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని చదువుపై దృష్టి సారించి భయం లేకుండా పరీక్షలు రాసి ఉన్నత మార్కులు సాధించాలన్నారు. వెనుకబడిన పిల్లలను గుర్తించి సబ్జెక్టు టీచర్లు వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో భయాన్ని పోగొట్టి మంచిగా పరీక్షలు రాసేలా చూడాలన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డార్మెటరీ, డైనింగ్ హాల్, వంటగది, స్టోరూమ్ ను ప్రతిరోజూ శుభ్రం చేసుకోవాలని, వంట సిబ్బంది శుభ్రతను పాటించాలన్నారు. పరీక్షలయ్యేంతవరకు పిల్లలకు సెలవులు ఇవ్వొద్దని, పాఠశాలను ఎవరూ విడిచి పోకుండా చూడాల్సిన బాధ్యత హెచ్‌ఎం పై ఉందన్నారు. హెచ్‌ఎం, వార్డెన్, సిబ్బంది స్థానికంగా ఉండాలన్నారు. అనంతరం సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ తరగతులను పీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భీమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రంజాన్ ఏర్పాట్లు చేయాలి

**మాడ్గులపల్లి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** మిర్యాలగూడ పట్టణంలోని పురాతన, వక్ఫ్ బోర్డు ఆధీనంలోనీ సరాయే మీరాలం మస్జిద్ కమిటీ పదవీ కాలం 16 నవంబర్ 2024న ముగిసిందని, అప్పటి నుండి ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వక్ఫ్ బోర్డుదేనని, ఇప్పటివరకు బోర్డు తరపున ప్రతినిధిని నియమించలేదన్నారు. రంజాన్ ఉపవాసాల మాసం మార్చి ఒకటి నుండి ప్రారంభం అవుతున్నందున మస్జిద్‌కు సున్నం వేసే పనులు, నీటి సరఫరా, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని బాధ్యులెవరు లేకపోవడంతో నిర్వహణ కష్టం అవుతుందని, మిర్యాలగూడ డివిజన్ వక్ఫ్ అధికారి బాధ్యతల దృష్ట్యా జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించి ఏర్పాట్లు చేయించాల్సిందిగా కోరుతూ మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటికు మస్జిద్ ముసల్లియాన్ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ మాజీ సభ్యులు ఎండి.అస్లాం, ముసల్లియా న్ షేక్ అబ్దుల్లా, ఎంఎ.సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎండి.ఆరిఫ్, ఎండి.జహంగీర్, ఎండి మోహిద్, ఖాజా హమీదుద్దీన్, షేక్ .అయూబ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి




**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** నలగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి కోరారు. విద్యారంగంలో సరికొత్త మార్పులు తీసుకొచ్చేందుకు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కూడా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పై కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు.మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు బిజెపి కార్యాలయం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల కార్యాలయాన్ని మంగళవారం నా ప్రారంభించారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ఉపాధ్యాయుడిగా, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలు అందించారన్నారు.పలు సంవత్సరాలు ఉపాధ్యాయ సంఘంలో పని చేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి అని అన్నారు.ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఆయన కోరారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి గంగిడి మనోహర్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి,మేడి పాపయ్య,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాశమ్మ,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారులకు అభినందనలు

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అభినందించారు తెలిపారు. కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి1వరకు జరిగిన, ఈ క్రీడల్లో నల్లగొండ జిల్లా పోలీస్ క్రీడాకారులు వ్యక్తి గత పోటీలు,800 మీటర్ల మెన్ అండ్ ఉమెన్ 2 బంగారు పతకాలు, స్విమ్మింగ్ పోటీల్లో 2 బంగారు పతకాలు,2 సిల్వర్ పతకాలు, 1500 మీటర్లు ఉమెన్ పోటీల్లో 1 సిల్వర్, బ్యాట్మెటెన్ డబల్స్‌లో సిల్వర్, వాలీబాల్, కబడ్డిలో సిల్వర్ మరియు హాకీలో కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు హరి బాబు,శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డుపై గ్రామస్తుల నిరసన

**కల్లూరు, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** కల్లూరు మండల పరిధిలోని కిష్టయ్యబంజర గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అధికారులు, ప్రజా ప్రతినిధుల పనితీరుకు నిరసనగా ఖాళీ బిందెలతో గ్రామంలోని రోడ్డుపై ప్రజలు మంగళవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం కింద గ్రామంలో తాగునీటి కోసం 20 వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగిందని అన్నారు.

మిషన్ భగీరథ వాటర్ కొన్ని ప్రాంతాల్లో మాత్రమే అరకొరగా సరఫరా అవుతుందని ఎస్సీ కాలనీ లోని 30 కుటుంబాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీలో త్రాగునీటి కుళాయిలు లేకపోవడం తో గ్రామంలోని ఓ వ్యక్తికి సంబంధించిన బోర్ వద్ద నుంచి ప్రతిరోజు త్రాగునీటిని తెచ్చుకోవడం జరుగుతుందని అన్నారు. ఇతరత్రా అవసరాలకు నీటి సరఫరా లేక సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి పనులు చేసుకోవాల్సి వస్తుందంటూ తెలిపారు. త్రాగునీటి సరఫరా విషయంపై పలుమార్లు గత ప్రభుత్వంలో ఉన్న పాలకవర్గానికి, సంబంధిత శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం కాలేదు అన్నారు. ప్రస్తుత ఇన్చార్జి కార్యదర్శి అడిగితే పంచాయతీలో నిధులు లేవంటూ సమాధానం చెబుతున్నారు అన్నారు. ప్రస్తుతం మండల స్థాయి, గ్రామస్థాయి ప్రత్యేక అధికారులకు, స్థానిక ఎంపీడీవోకు,ప్రజా ప్రతినిధుల దృష్టికి కూడా పలుమార్లు త్రాగునీటి సమస్య విషయమై తెలియపరచినప్పటికిని నేటికిని సమస్య పరిష్కారానికి నోచుకోలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా మండలస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్రాగునీటి సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య బంజారా ఎస్సీ కాలనీకి చెందిన పెరుమళ్ళపల్లి రమేష్, దాసు, వాడపల్లి లెనిన్, మహేష్, సురేఖ, కాశీ మల్ల ప్రవీణ్ వాడపల్లి ఝాన్సీ, రజిని, జంగం మారయ్య, సుశీల, రాంబాబు కృష్ణ వాడపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కొర్వీ చెడ్‌లో అక్రమ మైనింగ్ మూడు లారీలు సీజ్

- జరిమానా వేసిన తహశీల్దార్ వై.వెంకటేష్



**బషీరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** మైనింగ్ అధికారుల నిఘా లేకపోవడంతో నాపరాతి గనులు ఇష్టారాజంగా తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు.సోమవారం రోజున బషీరాబాద్ మండల పరిధిలో కొర్వీ చేడ్ గ్రామంలో ప్రభుత్వ,పట్ట భూముల్లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్ చేస్తున్నారు. నాపరాతులను తవ్వి నాపరాతి బండలను వివిధ రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తూ సొమ్ముతో చేసుకుంటున్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై మైనింగ్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టక లేకపోతున్నారు. నాపరాతి గనులపై సోమవారం రోజున తహశీల్దారు వై.వెంకటేష్ నమ్మదగిన సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది గనులపై దాడి చేసి మూడు లారీలు పట్టుకున్నారు.ఈ సందర్భంలో తహశీల్దార్ వై.వెంకటేష్ మాట్లాడుతూ పట్టుబడ్డ లారీలను పోలీస్ సిబ్బంది సహాయంతో పోలీస్ స్టేషన్ తరలించి,సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు,సీజ్ చేసిన లారీలకు ఒక్క లారీకి పదివేల జరిమానా,రెండు లారీలకు ఎనమిది వేయిల జరిమానా వెయ్యడం జరిగిందని తెలిపారు.

## మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించేందుకు కృషి

- మాడ్గులపల్లి ఎపిఎం చంద్రశేఖర్



**మాడ్గులపల్లి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** మండలంలో అర్హులైన ప్రతి మహిళ సంఘానికి బ్యాంకు రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు మాడ్గులపల్లి ఏపిఎం భాషపాక చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం మండలం లోని ఆగామోత్కుర్ గ్రామంలో స్త్రీ నిధి,బ్యాంకు లింకేజీ రుణాలు, కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్(సిఐఎఫ్) రుణాలు రికవరీకోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలనుంచి రికవరీ చేసిన నగదును తెలంగాణ గ్రామీణ బ్యాంకు – ఆగమోత్కుర్ బ్రాంచిలో జామచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆగామోత్కూర్ బ్రాంచి పరిధిలోని సిసి లు,వివోఎ లతో కలిసి "కమ్యూనిటీ బేస్డ్ రికవరీ మెకానిజం(సీబీఆర్ ఎం)"సమావేశానికిహాజరయ్యారు.ఈసందర్భంగాఎపిఎం మాట్లాడుతూ బ్రాంచి పరిధిలో బ్యాంకు లింకేజీ గ్రౌండింగ్ పెండింగ్ లో ఉన్న 18 సంఘాలకు చెందిన మొత్తం రూ.1.89,00,000 ల గ్రౌండింగ్ గురించి మాట్లాడి ఒక వారం రోజులలో గ్రౌండింగ్ పూర్తిచేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.బ్రాంచి పరిధిలోని అన్ని గ్రామాలలో కలిపి సక్రమంగా అప్పులు చెల్లించని 17 మహిళా సంఘాలను గుర్తించి ఒన్ టైమ్ సెటిల్మెంట్(ఓటిఎస్) కింద సంఘాలకు ప్రస్తుతం ఉన్న అప్పు నిల్వలో 25శాతం చెల్లించినట్లయితే లోన్ క్లోజ్ చేసి తిరిగి 6 నెలలు సక్రమంగా పొదుపు చెల్లించినట్లయితే మళ్ళీ బ్యాంకు లోన్ ఇస్తామని అని బ్యాంకు మేనేజర్ తెలియజేశారు. ఈ నెల 15వ లోపు చేస్తామని తెలియజేసినట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు –ఆగామోత్కుర్ బ్రాంచి మేనేజర్ జె .దేవానాయక్, సిసి పి.నాగయ్య,స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్, ఎ.ఉమామహేశ్వరి, విఓఎలు రేణుక, లలిత, పద్మ, శైలజ, యాదమ్మ, నర్మద, నీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలకు ముగిసిన నామినేషన్స్ ప్రక్రియ



**ఖమ్మం, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలకు మంగళవారం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. స్వర్ణ భారతి కమ్మ కల్యాణ మండపంలో ఏ కార్యక్రమం జరిగింది. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రక్రియ సాగింది. సంఘ పెద్దల ఆధ్వర్యంలో నియమించబడిన కమ్మ మహా జన సంఘం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సంఘ సభ్యులతో మాట్లాడి కార్యావర్గాన్ని ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు.దీంతో ఒక్క సెట్ నామినేషన్లు దాఖలు చేయడం తో ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. ప్రెసిడెంట్ గా కొల్లు రఘు సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ గా కర్ణాటి రమాదేవి, జనరల్ సెక్రెటరీగా చావా రాము, జాయింట్ సెక్రెటరీగా వజ్జా శ్రీనివాసరావు, ట్రెజరర్ గా తుళ్లూరి నిర్మల, ఇ.సి. మెంబర్ గా తాళ్లూరి మురళి కృష్ణ నామినేషన్లు వేశారు.నామినేషన్ల కార్యక్రమానికి సంఘం ప్రాథమిక సభ్యులు భారీగా హాజరయ్యారు.

## పీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం



**శంకరపట్నం, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ ఆరోగ్య వైద్య బృందం సందర్శించారు. ఆసుపత్రిలో సరైన సదుపాయాలు, పరికరాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఆసుపత్రి పరిశుభ్రత తదితర పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణపై సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనాభా పరిశోధనాధికారి డా.శరవన్, రాజ్ కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారి స్వామి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా.చందు, మండల వైద్యాధికారి గొట్టే శ్రవణ్, డా.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతస్థాయికి చేరుకునేందుకు విద్యార్థినులు కృషి చేయాలి

- మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసారు.రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చు విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిహెచ్.డబ్ల్యూ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె.ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగ సరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.

## మందుల సామేల్‌పై ఆరోపణలు అర్థరహితం

- అగ్ర వర్ణాల నాయకుల మెప్పు కోసమే జరిగిన సభ
- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** చింతకుంట్ల వెంకన్న స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు ప్రతిష్టని దెబ్బతీసేలా అగ్రవర్ణ నాయకుల మెప్పుకోసం తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పై కొందరు కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం అర్థరహితమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సోమవారం మోత్కూర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశం స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రమేయం లేకుండా నిర్వహించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి ప్రయోజనాలు కోసం దొంగ చాటుగా సభను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశ్నించారు.52,000 వేల ఓట్ల మెజార్టీతోగెలిపించామని చెబుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై అవార్కులు చవాకులు మాట్లాడడం ఏంటని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనీ నేతలూ ఎటు వైపు తీసుకెళ్లననే ఆలోచన వారికి లేదా అని అన్నారు. కేవలం ఎమ్మెల్యేను అప్రతిష్ట చేయాలని ఉద్దేశంతోటే ఈ దొంగ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందో ప్రజలకు తెలియజేయాలన్నారు.మిమ్మల్ని ఎమ్మెల్యే సామెల్ ఏనాడైనా ఒక్క మాట అన్నాడా ఏ ఉద్దేశంతోటి సభను పెట్టారు ప్రజలకు వివరించి చెప్పాలన్నారు.ఈరోజు ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులు మందుల సామేల్ నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 1300 కోట్లను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయడమే ఆయన తప్ప అని అన్నారు. వెనుకబడిన నియోజకవర్గం ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తున్నందుకా ఎమ్మెల్యే పై మానసిక దాడికి దిగుతున్నారని అన్నారు.ఒక్కరిద్దరి ప్రయోజనాల కోసం ఈ మీటింగులు పెట్టినంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ విలువలు పెరుగుతాయా అని అన్నారు. మందుల సామేల్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి వారిని వారి కుటుంబ సభ్యులను బదనాం చేయడానికి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని కాంగ్రెస్ శ్రేణులు నిశ్చితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అవన్నీ బందు పెట్టి అందరం కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుందామని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు, జిల్లా నాయకులు దాసరి శ్రీను,మండల సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, అందే పరశురాం,చింతకుంట్ల సైదులు,వేణు, జనార్ధన్, శ్రీను, యాదగిరి, ఎల్లయ్య, అశోక్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పరిశీలన



**రఘునాథపాలెం, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు ఆదేశాల మేరకు మండలంలోని కోయచలక గ్రామంలో రల్నకిలీ విత్తనాలతో దెబ్బ తిన్న పంటలని వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. సబంధిత కంపెనీ ప్రతినిదులతో వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు కొంగర వెంకటేశ్వర్లు ఏఓ ఉమా మహేశ్వర్ రెడ్డి, ఏఈఓ కార్తీక్, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, చెరుకూరి పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య



**బషీరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** మండల పరిధిలో నవల్గా గేటు వద్ద బండరాళ్లు మోది గుర్తు తెలియని వ్యక్తులు శ్యామప్ప తండ్రి ఆశప్ప వయసు 38 సంవత్సరాలు వ్యక్తి న్ని దారుణ హత్యకు చేసినట్లు ఎస్.ఐ పి.శంకర్ తెలిపారు.సమాచారం అందుకున్న తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి, గ్రామీణ సీఐ నగేష్ తన సిబ్బందితో ఘటన స్థలాన్ని పరిశీలించారు.గుర్తు తెలియని వ్యక్తులు శ్యామప్ప తలపై బండరాళ్లతో మోది హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు.డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రప్పించి, సంఘటనా స్థలంలో వివరాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.త్వరలో వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి,గ్రామీణ సి.ఐ నగేష్,ఎస్.ఐ పి.శంకర్ తెలిపారు.

## రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా-వెంకన్న



**చేర్యాల, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న తెలిపారు. మంగళవారం చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు సర్వ సభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ లలో భాగంగా ఏడాది లోపే రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అర్హులైన రైతాంగానికి 2లక్షలు రుణమాఫీ, కొత్త రుణాలు, రైతు భరోసా, ఎకరానికి ఐదు వందల బోనాస్ అందిస్తుందన్నారు. వడ్లు, కందులు, పత్తి పంటలకు మద్దతు ధర కల్పిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కందులు ఎకరాకు 3.30 క్వింటళ్ల నుంచి 6 క్వింటాల వరకు దిగుబడి ఉంటుందని దిగుబడిని దృష్టిలో పెట్టుకుని 6 క్వింటళ్లకు పెంచాలని, ఆన్ లైన్ లో నమోదు కానీ రైతుల కందులు కొనుగోలు చేయడం కోసం ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేయుటకు మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు అనేక అంశాల పై చర్చించి పలు తీర్మానాలు చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ లో కందులను పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ అధికారి పరమేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఇర్రి రామ్ రెడ్డి, వంగా కృష్ణ రెడ్డి, బైరగోని భాను గౌడ్, బండారి కనకయ్య, తడక లింమూర్తి, బైతి శ్రీనివాస్, సింగపాక కుమార్, పెసర్ల అంజయ్య, పాల లక్ష్మి నారాయణ, అర్జుల పోషిరెడ్డి, లక్ష్మి, అండాలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అసంపూర్తిగా టాయిలెట్స్

- అవస్థలు పడుతున్న విద్యార్థులు



**బొంరాస్‌పేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** మండల పరిధిలోని మదనపల్లి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్స్ లేక అవస్థలు పడుతున్నారు. గతంలో టాయిలెట్స్ నిర్మాణ పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేయడంతో అవస్థలు తప్పడం లేదని ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.మొత్తం పాఠశాలలో 37 మంది విద్యార్థులు ఉన్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి వెంటనే టాయిలెట్స్ నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

## అధికారులు పారదర్శకంగా పని చేయాలి

- పంచాయతీ పూర్తి వివరాలు కార్యదర్శులకు తెలిసి ఉండాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్‌పవర్ నర్సరీ ఆకస్మికంగా సందర్శన



**ఆత్మకూరు (ఎస్), ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** అధికారులు పారదర్శకంగా పనిచేసి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవార్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు (ఎస్) మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు అవగాహనపరిచి ప్రభుత్వ దవాఖానాలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డి వార్మింగ్ డే మండలంలోని అందరి పిల్లలకు అందే విధంగా చూడాలన్నారు. మందుల స్టాకు వివరాలు డాక్టర్ మౌనిక ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అంగన్వాడి సిబ్బంది గర్భిణీలకు, పిల్లలకు పోషకాహారం వందేళ చర్యలు తీసుకోవాలన్నారు. శ్యామ్యూమ్ పిల్లల వివరాలు రిజిస్టర్లో నమోదు సక్రమంగా లేకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సంఘాలలో డబ్బులు ఎవరు దుర్వినియోగం చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎమ్ మంజులకు తెలిపారు. మండలంలో పంటల వివరాలు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా చూడాలని వ్యవసాయ అధికారి దివ్య ను కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికలు మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ కార్యదర్శులకు తెలిపారు .గ్రామాల వారిగా త్రాగునీటి వివరాలు ట్యాంకుల సామర్థ్యం కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారి రవికుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ముందుగా దాచారం నర్సరీని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ కూడా బాధ్యతగా చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ నాయక్, తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో, ఎంపీ ఓ రాజేశ్వర్, ఏపీవో ఈశ్వర్, ఏపీఎం మంజుల, వ్యవసాయ అధికారి దివ్య, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి రాహుల్, డిఈ గోపి, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్

## ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4( జనం సాక్షి):**



జల్సాలకు, బెట్టింగ్ లకు అలవాటుతో చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న ఇద్దరు యువకులను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జల్సాలకు, బెట్టింగ్ లకు అలవాటు పడిన ఇద్దరు వ్యక్తులు డబ్బుల కోసం ద్విచక్ర వాహనాలు చిరునామా అడుగుతున్నట్లు నటిస్తూ చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న ఇద్దరు యువకులను అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. మెదక్ పట్టణానికి చెందిన మహ్మద్ అబ్దుల్ ఖదీర్, మహమ్మద్ అబ్దుల్ షఫీ ఇద్దరు వారి స్నేహితుడైన మహ్మద్ హఫీజ్ వద్ద నుండి బైక్ తీసుకుని, చైన్ స్నాచింగ్స్ పాల్పడుతున్నట్లు తెలిపారు.సోమవారం సాయంత్రం ఔరంగాబాద్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా యునికార్న్ బైక్ పై వెళు_న్న ఇద్దరిని ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకొని పారిపోయారని అన్నారు. పోలీసులు వారిని వెంబడించి హవేలి ఘనపూర్ లో విచారణ చేయగా హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని ముత్తాయి కోట, జక్కన్నపేట, బూరుగుపల్లి శివారులో చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి ఆరు తులాల బంగారం, రెండు హెల్మెట్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని రికవరీ చేసినట్లు తెలిపారు. అలాగే కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపూర్, రాజంపేట, బిక్నూర్ మండలం జంగంపల్లి శివారులో ఆరు తులాల బంగారాన్ని చైన్ స్నాచింగ్ చేసినట్టు తెలిపారు. కామారెడ్డి లో చైన్ స్నాచింగ్ లో దోచుకున్న బంగారాన్ని హైదరాబాదులోని వాల్యూ గోల్డ్ లో అమ్మగా వచ్చిన 2, 08,293 నగదును చెరిసగం పంచుకున్నారని తెలిపారు. వాల్యూ గోల్డ్ వారికి కూడా నోటీసులు ఇచ్చామని దాన్ని కూడా రికవరీ చేస్తామని తెలిపారు. యువకుల మీద తల్లిదండ్రుల మీద నిఘా ఉంచాలని యువత మంచి మార్గంలో నడిచేటట్లు ఆదర్శంగా ఉండాలని కోరారు.

# మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4 (జనం సాక్షి):**

మెదక్ పిల్లి కోటాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య విద్యార్థుల తో వారి విద్య భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల క్యాంటీన్ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ, హాస్టల్ వసతుల గురించి ప్రిన్సిపాల్ డా. రవీంద్ర కుమార్ కలెక్టర్ కు వివరించారు. విద్యార్థులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా అన్నీ ఆదునిక సౌకర్యాలతో విద్య భోదన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సిపాల్ డా. జయ , సూపరిండెంట్ శివదయాళ్ విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన లక్ష్యాలు మెరుగుపరుచుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4 ( జనం సాక్షి ):**



జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి ఉపాధి కల్పన లక్ష్యాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మండలములో బాలానగర్ ఏరియా నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి షెడ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ ఈ యూనిట్ పెట్టడం ద్వారా రైతుకు ఆర్థిక అభివృద్ధి చేకూరే లాభనష్టాలను, వ్యాపార లావాదేవీలను స్వయంగా బి వీణ మహిళా రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి మొదటి దశలో ఉన్న షెడ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకుని యూనిట్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.ఒక కోటి రూపాయల వ్యయంతో ఈ యూనిట్ ప్రారంభించాల్సి ఉండగా. ఇందులో లబ్ధిదారిన వాటా 10 లక్షల కాగా, బ్యాంకు రుణం 40 లక్షలు ఉంటుందని చెప్పారు. యూనిట్ సబ్సిడీ 50 లక్షల లభిస్తుంది అన్నారు. 500 గొర్రెలు లేదా మేకలు 35 పొట్టేళ్లు లేదా మేక పోతులతో కూడిన బ్రీడింగ్ ఫారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వారికి 'నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్' ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద కేంద్ర ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించిందన్నారు. ఔత్సాహకులు. వీరు జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకంలో అనుభవం కలిగి ఉండాలన్నారు. త్వరితగతిన యూనిట్ ప్రారంభించి ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్ వెంకటయ్య, డాక్టర్లు లక్ష్మణ్, వినోద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివిధ దళాల ఉద్యోగాలపై అవగాహన సదస్సు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



దేశ మరియు రాష్ట్ర రక్షణ శాఖ ఉద్యోగాలపైన జిల్లా వ్యాప్తంగా కల్పిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా మంగళవారం నాడు వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉట్కూరు మండలంలోని బిజ్వార్ మరియు ఉన్నత పాఠశాలలో 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు వివిధ రకాల కేంద్ర ప్రభుత్వ ఆర్మీ ఉద్యోగాల అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మరియు మండలంలోని వివిధ పాఠశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు ఇందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉద్యోగం ఉద్యోగంలో ఉంటూ ప్రస్తుత విరామ సమయంలో జిల్లా విద్యార్థుల కోసం జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నందుకు ఆంజనేయులు ఆర్మీ మరియు వారియర్ సభ్యులు బలు అంభిక ను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్ కిషోర్ కుమార్,మహేష్ కుమార్,రమేష్ గోపాల్,నాగరాజు,గజలప్ప ,హర్షద్ నరేష్ అకాడమీ సపోర్టింగ్ టీం హరీష్ రాకేష్ మధు వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఓటర్ జాబితాపై రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన

## అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4 (జనం సాక్షి ):**



గ్రామపంచాయతీ వార్డు వారి ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యతో కలిసి గ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ జాబితా, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు పోలింగ్ నిర్వహణకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవడం, సంబంధిత విషయాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్స్ ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు-2,52,797 ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు-2,72,672 ఉన్నారని, అలాగే ట్రాన్స్ జెండర్స్-09 మంది ఉన్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన ఓటర్ జాబితాను అనుసరించి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను సిద్ధం చేయడం జరిగిందని ఇందులో అనుబంధం 1 అనుబంధం 2 కొత్తగా అనుసంధానం చేయడం జరిగిందని, విషయాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ టీఎం కాలిక్, సిపిఎం నుండి నరసమ్మ, టిఆర్ఎస్ పార్టీ ఆంజనేయులు,బి ఎస్ పి సిద్ధి రాములు , బిజెపి నుంచి చల్ల నరేందర్, సి.పి ఐ నుండి విజయలక్ష్మి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాలురకు సమానంగా బాలికలకు స్వేచ్ఛ హక్కు

**న్యాల్ కల్ లో భేటీ బచావో.. బేటి పడావో**

**న్యాల్ కల్, ఫిబ్రవరి 04, (జనం సాక్షి)**





జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శ్రీ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో.."భేటీ బచావో బేటి పడావో" కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా సాధికారత సమన్వయకర్త పల్లవి, జహీరాబాద్ డివిజన్ ఇన్చార్జి సిడిపిఓ అంజమ్మ, వైద్యాధికారులు డాక్టర్ జైన్ అమృత్ రాజ్, డాక్టర్ హైమావతిలు కస్తూర్బా గాంధీ విద్యార్థిలీలు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం లకు అవగాహన కల్పించారు. బాలురతో పాటు బాలికలకు సైతం జీవించే హక్కు, విద్య హక్కు, స్వేచ్ఛ హక్కు, రక్షణ హక్కుల పై అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ, ఆడపిల్లల ప్రాముఖ్యత, ఆరోగ్యం, రక్తహీనత, పారిశుద్ధ్యం, కిషోర్ బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు, విద్యా ప్రాముఖ్యత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు ఏదేని సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే స్థానిక ఐసిడిఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. బాలికలు, అంగన్వాడి, ఆశ, ఏఎన్ఎం లతో కలిసి ఉన్నతాధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధికారులు డాక్టర్ వైశాలి, విశాల, అంగన్వాడి సూపర్వైజర్ అనిత, మారుతా, సుదర్శన్, సంగీత, నాగమణి, స్వప్న, భూమిక, గోపి రాజ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా విపుల్ జైన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**



కామారెడ్డి పట్టణానికి చెందిన విపుల్ జైన్ కి సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విడుదల చేసిన స్టేట్ కౌన్సిల్ సభ్యుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన విపుల్ జైన్ గతంలో బీజేపీ కామారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షుడు గా, జిల్లా ఉపాధ్యక్షుడిగా భాధ్యతలు నిర్వహించారు.తనపై నమ్మకంతో స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా నియామకానికి సహకరించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ విస్తరణకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

# బ్యాంకులు సామాజిక సేవారంగంలో ముందుండాలి

**మంథని, (జనంసాక్షి)**



బ్యాంకులు వ్యాపార వాణిజ్య సేవలతో పాటు సామాజిక సేవ రంగంలో ముందుకు సాగాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. మంగళవారం గోదావరి అర్బన్ బ్యాంక్ కార్యాలయంలో గోదావరి అర్బన్ బ్యాంకు సిబ్బంది, సుదాన్ గోల్డ్ లోన్ సభ్యుల ఆధ్వర్యంలో మంథని పట్టణంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి బ్యాంకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సిబ్బంది మాట్లాడుతూ ఇతర బ్యాంకుల కంటే మెరుగైన సేవలు కస్టమర్లకు అందిస్తున్నామని, సీనియర్ సిటిజన్ లకు ,స్త్రీలకు డిపాజిట్లపై వడ్డీ శాతం ఎక్కువ ఉందని, తక్కువ వడ్డీకి, ఎక్కువ మొత్తంలో బంగారంపై రుణాలు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గము అధ్యక్షులు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతురాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, సహాయక కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజులను ఘనంగా సత్కరించారు. గోదావరి అర్బన్ బ్యాంక్ క్యాలెండర్ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ కోరవేన రమేష్, సుదన్ గోల్డ్ లోన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక ,రాష్ట్రాల హెడ్ ఎన్నం పెల్లి సాయి కుమార్ ఏ.ఎస్.ఎమ్ వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ లక్ష్మణ్, గోదావరి సిబ్బంది శంకర్, గణేష్, నాగరాజు పాల్గొన్నారు

# క్రీడారంగంలో


## ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**శివ్వంపేట ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :**

క్రీడారంగంలో ఉన్నత స్థాయికి చేరుకొని ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలతో పాటు మంచి గుర్తింపు తీసుకురావాలని నవీన్ గుప్తా ఆకాంక్షించారు. మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన గుణగారి రాములు, కుమారుడు గుణగారి తారక్ నేషనల్ స్థాయి వాలీబాల్ పోటీలకు ఇటీవల ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ను మర్యాదపూర్వకంగా కలిశారు. నవీన్ గుప్తా గుణగారి తారక్ ను అభినందిస్తూ, క్రీడాకారునికి ప్రోత్సాహంగా 5 వేల రూపాయల నగదు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి కనబరిచారని, తద్వారా ఉత్తమంగా ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. క్రీడల పట్ల మనో ధైర్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. యువతను ప్రోత్సహించాలని ఉద్దేశంతో తాము అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు నవీన్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి గౌరీ శంకర్, ప్రభులింగం గౌడ్, వజ్జ శీను, వర్రె మల్లేష్ యాదవ్,శేషని ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# బిసి మహిళల అభ్యున్నతికి కృషి చేయాలి



**తాండూర్ నియోజకవర్గ బీసీ మహిళ అధ్యక్షురాలిగా అనిత**

**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి)**

బిసి మహిళల అభ్యున్నతికి మహిళా ప్రతినిధులు కృషి చేయాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్కుమార్ కందుకూరి అన్నారు. తాండూర్ అసెంబ్లీ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా రాజీవ్ కాలనీకి చెందిన అనితకు నియామక పత్రం అందజేసిన రాజ్ కుమార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకూర్.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా బీసీ సంఘం మహిళా ఉపాధ్యక్షురాలుగా అనిత,బిసి మహిళా సంఘం చేస్తున్న అనేక కార్యక్రమంలో అనిత చురుకుగా పాల్గొనవారని అందుకు గుర్తింపుగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశం మేరకు అనితను తాండూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా నియమించడం జరిగిందని, ప్రతి గ్రామంలో నూతన బిసి మహిళా సంఘాలు ఏర్పాటుకు అనిత కృషి చేయాలని అన్నారు.అనిత మాట్లాడుతూ నాపై విశ్వాసంతో జాతీయ బీసీ నాయకత్వం జిల్లా బీసీ నాయకులు అధ్యక్షులుగా నియమించినందుకు నాతో పాటు మహిళలు నన్ను ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .త్వరలోనే బీసీ మహిళా సభ ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, మహిళా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి ,బిసి మహిళా సంఘం ప్రతినిధులు లక్ష్మీనరసమ్మ, మంజుల, విజయలక్ష్మి, బషీరాబాద్ మండల అధ్యక్షురాలు వీరమని, సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్, బీసీ యువ నాయకుడు టైలర్ రమేష్ ,వివేక్ తదితరులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
05 ఫిబ్రవరి 2025

# భార్య మృతికి కారణమైన భర్తకు 10 సంవత్సరాల జైలు శిక్ష

- 25వేల జరిమానా విధింపు
- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4 (జనం సాక్షి)** : నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మహేష్ కుమార్ వయస్సు 29 సం.లు యద్గిరి జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి పై నేరము నిరూపణ అయినందున నేరస్థునికి 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 25వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.కేస్ యొక్క వివరాలు ఫిర్యాదుదారుడు మంగలి భరత్ కుమార్ నారాయణపేట మండలం సింగారం గ్రామానికి చెందిన తన చెల్లి అయిన భవాని వయస్సు 21 సంవత్సరాలు,2022 మే నెలలో కర్ణాటక, యాద్గిరి జిల్లాకు చెందిన మహేష్ కుమార్ కు ఇచ్చి వివాహం చేయడం జరిగింది.పెళ్లయిన రెండు మూడు నెలల వరకు ఇద్దరు బాగానే ఉన్నారని తర్వాత మహేష్ కుమార్ అతని తండ్రి నారాయణ, తల్లి పార్వతమ్మలు అదనపు కట్నం, రెండు లక్షలు తీసుకురావాలని మరియు వంట పని, ఇంటి పని రాదని మా చెల్లెల్ని శారీరకంగా మానసికంగా వేధించడంతో పాటు కొట్టడం జరిగిందని, అదనపు కట్నం తీసుకురాకపోతే ఎక్కడన్నా వెళ్లి చావమని మ చెల్లెలును సూటిపోటి మాటలతో వేధించడం జరిగిందని ఫోన్లో నాతో మాట్లాడి బాధపడగా నేను మా చెల్లిని సింగారం గ్రామానికి తీసుకురావడం జరిగింది. తరువాత పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మాట్లాడిన వారిలో ఎలాంటి మార్పు రాలేదు, 31.05.2023 నాడు మా చెల్లెలు భర్త, అత్తమామలు మా ఇంటికి వచ్చి రెండు లక్షల కట్నం ఇవ్వమని లేదా చావమని మా చెల్లెల్ని బెదిరించి వెళ్ళినారు. అదేరోజు రాత్రి అందరూ నిద్రపోయాక ఇంట్లో చీరతో ఉరి వేసుకొని చనిపోయింది ఇట్టి విషయంపై నేను అప్పటి పేట ఎస్సై సురేష్ కుమార్‌కు నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా, అట్టి ఫిర్యాదు పై ఎస్ఐ కేసు నమోదు చేశారు, అప్పటి నారాయణపేట డిఎస్పి సత్యనారాయణ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ నమోదు చేయగా, ప్రస్తుత నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య ఉత్తర్వుల మేరకు, సీఐ శివకుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు లు మరియు కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ బి. కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ అధికారులు పిసి విజయ్ కుమార్, హెచ్ జి మీర్జా బేగ్ సాక్షులకు సమాన్లు అందజేసి అట్టి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నిందితుడిపై నేరము నిరూపన అయినందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండి రఫీ నేడు తీర్పు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నీ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# మందకృష్ణ మాదిగను కలిసిన టిఎమ్మార్పీఎస్ నాయకులు



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను మంగళవారం టిఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు హైదరాబాదులో కలిశారు. ఇటీవల పద్మశ్రీ పురస్కారంను పొందిన మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కూడా సన్మానించారు.ఈ సందర్భంగా తప్పెట్ల శ్రీరాములు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే సభకు లక్ష డప్పులు వేల గొంతుకలు మాదిగలు,మాదిగ ఉపకులాల జాతి ఉద్యమానికి టీఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ సంకకు డప్పు తగిలించుకుని హైదరాబాద్ తరలిరావాలని పిలుపునిచ్చారు.ఏబిసిడి వర్గీకరణ కోసం జాతి అభివృద్ధి కోసం పోరాడుతామన్నారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు కృష్ణమాదిగకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్ మాదిగ, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగ, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్ మాదిగ, పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు మాదిగ, ఆత్మకూర్ (ఎస్)మండలం ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు పంతం లింగయ్య మాదిగ, చివ్వెంల మండల అధ్యక్షులు ఎడవెల్లి రాము మాదిగ, ఆత్మకూర్ (ఎస్)మండల అధ్యక్షులు బొల్లె అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులు సూరారపు నాగయ్య మాదిగ, పెన్ పహాడ్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి సందీప్ మాదిగ, దున్న దయాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

- బిజెపి జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్



**శివ్వంపేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయా జనతా పార్టీ అత్యధిక సీట్లు కైవసం చేసుకుని సత్తా చాటుతామని బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు వెల్దాస్ మల్లేష్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల బీజేపీ జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన వెల్దాస్ మల్లేష్ గౌడ్ ను శివ్వంపేట బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి ముఖ్య నాయకులు అశోక్ సాదుల ఆధ్వర్యంలో ఇతర నాయకుల వెల్దాస్ మల్లేష్ గౌడ్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక హృదయపూర్వక తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ లోకల్ బాడీ ఎన్నికల్లో భారతీయా జనతా పార్టీ జెండా ఎగిరేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకలి బిక్షపతి, కొండలి రావు, గోప్యా నాయక్, నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, గిరి, శంకర్, కృష్ణ, చిన్నకృష్ణ, దుబ్బ శేఖర్, సుధాకర్, మహేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : రాబోయే వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్పీడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లతో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అత్యవసర ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా మహాత్మా గాంధీ ఆసుపత్రిలోని జనరేటర్ లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్‌లో ఉంచుతూ సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి, ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యానువల్ నుండి ఆటో మోడ్‌లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో, జనరేటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, పర్యవేక్షకులు కిషోర్, పద్మావతి, ఆర్ ఎం ఓలు మురళి, వంశీ ప్రియ, సత్యజిత్ రే, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి



**పాపన్నపేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.మంగళవారం అమ్మవారిని ఇబ్రహీంపట్నం కోర్టు,రంగారెడ్డి జిల్లా సివిల్ న్యాయమూర్తి రీటా లాల్ చంద్ దంపతులు దర్శించుకున్నారు. అర్చకులు పార్థివ శర్మ మాత కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి



**పాలకుర్తి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : కుక్కలు దాడి చేయడంతో 22 గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని చెన్నూరులో మంగళవారం తెల్లవారు జామున జరిగింది. గ్రామానికి చెందిన జోగు మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటికి సమీపంలోని గొర్రెల కోట్టంలోను ఉం చుతున్నాడు. తెల్లవారు జామున గొర్రెలు అరుపులు వినిపించగా కొట్టం వరకు వచ్చిన మల్లయ్య చప్పుడు విన్న నాలుగు పిచ్చి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయడంతో 22 గొర్రెలు చచ్చి పోయాయి. దీంతో ఒక్కసారిగా కన్నీరు మున్నీరై రోదించాడు మల్లయ్య 22 గొర్రెల విలువ రూ. 2లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాదితుడు బోరున విలపించాడు, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# డి-40 కెనాల్ నీటి సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే



**బోధన్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : బోధన్ మండలం అమ్దాపూర్, ఎరాజ్ పల్లి, ఊట్పల్లి తదితర గ్రామాలకు సంబంధించిన డి-40 కెనాల్ నీటి సరఫరా సమస్యను మంగళవారం ఎమ్మెల్యే ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. నీటి సమస్యపై మూడు గ్రామాల రైతులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి తీసుకెళ్లగా ఇరిగేషన్ అధికారులు వచ్చి పరిశీలించి సమస్యని పరిష్కరిస్తామని రైతులకి భరోసా ఇవ్వడం జరిగింది. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టర్ ఆదేశంతో మల్గి కార్యదర్శిపై డిఎల్పిఓ అమృత విచారణ

- పలు పంచాయతీ రికార్డుల స్వాధీనం..!



**న్యాల్‌కల్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : న్యాల్‌కల్ మండలం, మల్గి గ్రామ పంచాయతీ కార్యదర్శి జీ.గోవర్ధన్ విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, తరచుగా గైర్హాజరవుతున్నారని, పలు సంక్షేమ పథకాల అమలు, ధ్రువ పత్రాల అనుమతులు, తదితర ధ్రువ పత్రాల కోసం చేతి వాటం ప్రదర్శిస్తున్నారని గ్రామానికి చెందిన పలువురు యువకులు, గ్రామస్తులు జనవరి 20న "ప్రజావాణి"లో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మంగళవారం జహీరాబాద్ డివిజన్ డిఎల్పిఓ అమృత నేరుగా మధ్యాహ్నం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్, హాజరైన పలువురు గ్రామస్తులతో కలిసి మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఫిర్యాదు చేసిన పలు అంశాలపై విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ఇండ్ల నిర్మాణ అనుమతులు, పురాతన ఇండ్లకు తాజాగా అనుమతి పత్రాలు, మరణ ధ్రువపత్రాలు, అక్రమంగా మరణ ధ్రువపత్రాలు, వివాహ అనుమతుల కోసం, తదితర పత్రాల కోసం రూ. వందలు, వేలల్లో చేతి వాటం ప్రదర్శిస్తున్నాడని "ప్రజావాణి"కి ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. గ్రామానికి చెందిన పలువురితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి



**నంగునూర్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ విమర్శించారు. నంగునూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సాదుల పవన్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం సిగ్గుచేటని, కేంద్రం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. విద్యను ప్రయోజనవంతంగా అభివృద్ధి చేస్తున్నామనే ప్రచారం ఉన్నప్పటికీ, వాస్తవాలు కేంద్ర విధానాలు విరుద్ధంగా ఉన్నాయనీ, జీడీపీలో విద్య రంగానికి కేటాయింపు 6 శాతం ఉండాలి కానీ, బడ్జెట్‌లో కేవలం 2.8 శాతం మాత్రమే కేటాయించారని విమర్శించారు. 8 మంది ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నప్పటికీ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నోరు మెదప లేదన్నారు. ఈ కార్యక్రమంలో బడే.అశోక్, నవీన్, బొజ్జ గోపి, శ్రీధర్, రాజు, నగేష్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**హయత్‌నగర్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : నాడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెంటనే సవరించాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు హాజరయి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా శ్రామిక బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ 55.60 లక్షల కోట్లకు పైగా రూపొందించిన బడ్జెట్ 12 లక్షల కోట్ల కేవలం వడ్డీ చెల్లించడానికి పోతుందని తెలిపారు. కోట్లాదిమంది ఉపాధి కూలీలు పొట్ట గడవడానికి నిధులు కేటాయించాలని 2 లక్షల కోట్లు అడిగితే 85 వేల కోట్లకు దానిని పరిమితం చేశారని ఆగ్రహం చేశారు. కార్మిక అసంఘటిత రంగాలకు కేటాయించలేదన్నారు. ఫలితంగానే ఆదుకోవడానికి కావలసిన ఎలాంటి ప్రతిపాదనలు బడ్జెట్లో లేదన్నారు జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ వ్యవసాయ సబ్సిడీలకు కోత పెట్టారని ఎరువుల్లో రాయితీల్లో 11 వేల కోట్ల కోతపెట్టారని శ్రామికుల గిరిజనులు దళితులకు వ్యతిరేకంగా విద్యా వైద్యానికి ఈ బడ్జెట్ లో ఎలాంటి ఉపయోగం లేకుండా బడ్జెట్ పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 16% గా ఉన్న దళిత జనాభాకు ఐదు శాతం ఏడు శాతంగా ఉన్న గిరిజనులకు రెండు శాతం నిధులు కూడా కేటాయించలేదని చెప్పారు. మైనారిటీల సంక్షేమానికి కేవలం 3000 కోట్లు నిధులను పరిమితం చేసినారు. విద్య వైద్యానికి కలిపి 25 శాతం నిధులు కావాలని కోరుతుంటే దీని నాలుగు శాతానికే పరిమితం చేసి వాటిని వ్యాపార మాయంగా మార్చేందుకు కోరుకుంటున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు అన్నిటిని కుదించి వేసిందని ఎస్సీ ఎస్టీలకు ఇచ్చే సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. తెలంగాణపై కేంద్ర బడ్జెట్లో వివక్ష సూపించిందని అన్నారు. ఈనెల 10వ తారీఖున ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను సమరించాలని చలో ఇంద్ర పార్క్ మహాధర్నకు కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు మహిళలు యువకులు, విద్యార్థులు వృత్తిదారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్, భాస్కర్, సామ్యూల్, ఈ నరసింహ, జగదీష్, చంద్రమోహన్, జగన్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, మండల కార్యదర్శిలు ప్రజాసంఘాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** : చెరువుగట్టు జడల పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించినటువంటి గణపతి పూజా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకి దేవస్థానం ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించేటటువంటి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లనీ జిల్లా యంత్రాంగం పూర్తి చేయడం జరిగిందని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని శాంతి భద్రతలు, వాహనాల పార్కింగ్, క్యూలైన్, భక్తుల సౌకర్యాలు తదితర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేసి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులు పరిశుభ్రతను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. నేడు తెల్లవారుజామున 4 గం.లకి శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కళ్యాణ మహోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఉన్నతాధికారులు పాల్గొనడం జరుగుతుందని దేవస్థానం ఈవో నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, రేగట్టే నరసింహారెడ్డి, రేగట్టె రాజశేఖర్ రెడ్డి, వడ్డే భూపాల్,వారాల రమేష్, నరేందర్ రెడ్డి,సట్టు సత్తయ్య,దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పన్ను విధానం రద్దు..



కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానంపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టి ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచింది. ఈ క్రమంలో పాత పన్ను విధానం రద్దు చేస్తారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో పాత పన్ను విధానం రద్దుపై కీలక అప్డేట్ ఇచ్చారు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఇంతకీ ఆమె ఏం చెప్పారంటే.

కొత్త పన్ను విధానంలోకి ఇప్పటికే 70 శాతానికిపైగా ట్యాక్స్ పేయర్లు మారిపోయినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంపైనే ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచారు. ఈ కొత్త విధానాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం కొనసాగుతోంది. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక అప్డేట్ ఇచ్చారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని కుండ బద్దలు కొట్టేశారు. ఇండియా టుడే బిజినెస్ టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్ ఈ మేరకు పాత పన్ను విధానం రద్దుపై స్పష్టత ఇచ్చారు.'ట్యాక్స్ పేయర్లందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదని సమాధానం ఇచ్చారు. ట్యాక్స్ ఫైలింగ్ ప్రక్రియ సరళంగా ఉండాలనే ఉద్దేశంతోనే కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. అలాగే కొత్తగా తీసుకురానున్న ఆదాయపు పన్ను చట్టం గురించి మాట్లాడారు. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో మార్పులు, చేర్పులతో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కొత్త పన్ను చట్టం బిల్లును ప్రవేశపెడతామని, ఆ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

మరోవైపు.. వస్తు సేవల పన్ను శ్లాబుల కుదింపు, రేట్ల తగ్గింపు ఓ కొలిక్కి వచ్చిందన్నారు నిర్మలా సీతారామన్. దీనిపై త్వరలోనే జీఎస్టీ మండలి ఓ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం 5, 12,18,28 శాతం చొప్పున మొత్తం 4 శ్లాబులు అమలవుతున్నాయని గుర్తు చేశారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, రేట్ల సరళీకరణకు సంబంధించిన కసరత్తు ఇప్పటికే పూర్తయినట్లు చెప్పారు. జీఎస్టీ మండలిలో త్వరలోనే ఈ అంశంపై నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తాను వ్యక్తిగతంగా రేట్లతో పాటు శ్లాబుల సంఖ్య కూడా తగ్గించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులకు ఊరట కల్పించారన్న ప్రచారాన్ని కొట్టి పారేశారు ఆర్థిక మంత్రి. మూల ధన వ్యయం తగ్గలేదని రూ.11.21 లక్షల కోట్లు పెరిగిందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో దీని వాటా 4.3 శాతంగా ఉందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.




## విపణి

# 'క్రెడిట్ కార్డ్' కొత్త రూల్స్..

**దిగ్గజ బ్యాంక్ ప్రకటన..**
**కొత్త ఛార్జీలు, కండీషన్లు**

క్రెడిట్ కార్డు యూజర్లకు బిగ్ అలర్ట్. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. క్రెడిట్ కార్డు రూల్స్ మార్చినట్లు తెలిపింది. కొత్త వడ్డీ రేట్లు, కండీషన్లు, ఫీచర్లు ఫిబ్రవరి 20వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

క్రెడిట్ కార్డు వినియోగదారులకు బిగ్ షాకిచ్చింది దిగ్గజ ప్రైవేట్ రంగ బ్యాంక్ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఈ కొత్త రూల్స్ ఫిబ్రవరి 20, 2025 నుంచే అమలులోకి వస్తాయని తెలిపింది. కొత్త మార్పుల్లో యాన్యువల్ పర్సెంటేజ్ రేట్ లో మార్పు, ఫ్యూయల్ ఫీ, సర్‌చార్జీ మాఫీ, స్టేట్మెంట్, పేమెంట్ డ్యూ డేట్, ఎడ్యుకేషన్ ఫీ పేమెంట్స్, రైల్వే లాంజ్ యాక్సెస్, యాడ్ ఆన్ కార్డ్ ఫీ, కార్డ్ రీప్లేస్‌మెంట్ ఫీ వంటి కీలక అంశాలు ఉన్నాయి. క్రెడిట్ కార్డు బిల్లులు పూర్తిగా చెల్లించలేక కనీస పేమెంట్ చేసినప్పుడు ఏపీఆర్ అనేది కీలకంగా మారుతుంది. ఏపీఆర్ రేటు ప్రకారం వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. అందుకే క్రెడిట్ కార్డు యూజర్లు ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. స్టేట్‌మెంట్, పేమెంట్ డ్యూ డేట్..ఫస్ట్ మిలేనియా, ఫస్ట్ వెల్త్, ఫస్ట్ స్వైప్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన స్టేట్మెంట్ డేట్ అనేది ప్రతి నెలా 20వ తేదీగా ఉంటుందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తెలిపింది. అయితే, పేమెంట్ డ్యూ డేట్ మాత్రం 15 రోజులుగానే ఉంటుందని స్పష్టం చేసింది.థర్డ్ పార్టీ ప్లాట్‌ఫామ్స్‌తో ఎడ్యుకేషన్ ఫీ చెల్లింపులు..క్రెడ్, పేటీఎం, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఎడ్యుకేషన్ ఫీస్ చెల్లించినట్లయితే 1 శాతం ఫీ పడుతుంది. కనీస ఫీ రూ.249గా ఉంటుంది.

అలాగే స్కూల్, కాలేజీలోని పీఓఎస్ మెషీన్ల ద్వారా పేమెంట్స్ చేస్తే ఎలాంటి ఫీ ఉండదు.ఫ్యూయల్ ఫీ, సర్‌ఛార్జీ మాఫీ..ఒక స్టేట్మెంట్ సైకిల్‌లో ఫ్యూయల్ చెల్లింపులు రూ.30 వేలు దాటినట్లయితే 1 శాతం ఫీ కట్టాల్సి వస్తుంది. గరిష్ఠంగా రూ.300 వరకు సర్‌ఛార్జీ మాఫీ వస్తుంది.

# పెన్నీ స్టాక్ అదుర్స్..

**ఐదేళ్లలోనే లక్షకు రూ. 4 కోట్లు వచ్చాయ్.. అద్భుతం చేసిన షేరు ...**

భారత స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్తున్నాయి. మెక్సికో, కెనడా ప్రొడక్ట్స్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలపై వెనక్కి తగ్గారు. 30 రోజుల పాటు సుంకాల అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మార్కెట్లలో మళ్లీ కొనుగోళ్ల జోష్ నెలకొంది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఏకంగా 1300 పాయింట్లకుపైగా పెరిగింది. ఇక ఒక స్టాక్ ఇన్వెస్టర్లకు అద్భుత లాభాలు అందిస్తోంది.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి సెషన్లో భారీగా పడిపోగా.. ఇవాళ మాత్రం దూసుకెళ్తున్నాయి. తొలుత అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో ఉత్పత్తులపై 25 శాతం, చైనాపై 10 శాతం దిగుమతి సుంకాల విధింపు ప్రకటించగా.. ట్రేడ్ వార్ భయాలతో అంతర్జాతీయ అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అయ్యాయి. అయితే తాజాగా మెక్సికో, కెనడా వంటి దేశాలు సరిహద్దు భద్రతను కట్టుదిట్టం చేస్తామని హామీ ఇవ్వడంతో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. తాత్కాలికంగా ఈ సుంకాల విధింపును నెల రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. చైనా ప్రతిస్పందించని నేపథ్యంలో.. ట్రంప్ సుంకాల్ని ఆ దేశానికి అమలు చేశారు.అయితే ఇలా ట్రంప్ సుంకాల విధింపుపై వెనక్కి తగ్గగా స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల కళ కనిపిస్తోంది. వార్త రాస్తున్న సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 1400 పాయింట్లకుపైగా పెరగ్గా 78,550 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 380 పాయింట్ల లాభంతో 23,700 మార్క్కుపైన ఉంది.ఈ క్రమంలోనే ఇన్వెస్టర్లకు కాసుల పంట పండించిన ఒక స్టాక్ గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.




ఇదే రాజ్ రేయాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. 1993లో స్థాపించిన ఈ కంపెనీ సిల్వస్సాలో ఉంది. పాలిస్టర్ చిప్స్ తయారీ, ట్రేడింగ్‌లో ఉంది. ఈ కంపెనీ ప్రొడక్ట్ లిస్టులో ట్రైలోబాల్, కొట్లక్, ఫైర్ రెటర్డెంట్, ఆక్టా లోబల్ యార్న్స్ వంటివి ఉన్నాయి. ఇక తన ఉత్పత్తుల్ని పలు దేశాలకు ఎగుమతి చేస్తుంది. ఇందులో బ్రెజిల్, చిలీ, కొలంబియా, ఈజిప్ట్, పెరూ, స్పెయిన్, సిరియా, థాయిలాండ్, వియత్నాం వంటివి ఉన్నాయి.ఇక ఈ స్టాక్ మాత్రం ఇన్వెస్టర్లకు గత కొంత కాలంగా అద్భుతమైన రిటర్న్స్ అందిస్తుండటం విశేషం. ప్రస్తుతం ఈ స్టాక్ ధర %చీూజు% లో

రూ. 20.03 వద్ద ఉండగా.. ఐదేళ్లలో ఇన్వెస్టర్లకు ఏకంగా 39,960 శాతం

పెరిగింది. అంటే ఈ క్రమంలోనే స్టాక్ ధర రూ. 0.05 నుంచి ప్రస్తుత స్థాయికి పెరగ్గా.. లక్ష పెట్టుబడిని రూ. 4 కోట్లు చేయడం విశేషం.దీంతో ఇందులో పెట్టుబడి పెట్టిన వారికి కాసుల పంట పండిందని చెప్పొచ్చు.

## జాతీయం అంతర్జాతీయం



# అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

**భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం**

న్యూమార్క్:జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్‌గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు.

త్వరలో ఈ పనిని పూర్తిచేస్తామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వారిద్దరినీ తిరిగి భూమి పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం

ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు.

# ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

**వాటికి దూరంగా ఉండడమే మేలు**



**హైదరాబాద్:** ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు

ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అద్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి. అంటే శరీరం ఆకృతి ఇచ్చే కణాల పై ప్రభావం చూపుతాయి.

# అవినీతి వ్యతిరేక పోరాటం

## పేరుతో వంచించిన కేజ్రీవాల్ !



అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షిం చుకోబోతు న్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజ్రీవాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజ్రీవాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

**వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్**

**మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు**



వాషింగ్టన్: అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా

ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

# 10న నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**



నులిపురుగుల నివారణ మాత్రను ప్రతీ ఒక్కరికీ అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రను ఫిబ్రవరి 10న ఆయా పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించాలని తెలిపారు. జిల్లాలో 15వ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని, గత జూన్ 2024 మాసంలో 1-19 వయస్సు గల 2,58,599 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రను అందించడం జరిగి 102.40 శాతం మందికి అందించామని తెలిపారు. ప్రతీ పాఠశాల, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలనీ తెలిపారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలని తెలిపారు. పిల్లలను రక్త హీనత, బరువు తగ్గుదల, తదితర వ్యాధుల నుండి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం పై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు 14 రౌండ్ల కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 10 న 15 వ రౌండ్ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 17 మిగిలి పోయిన చిన్నారులకు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్య మాట్లాడుతూ.. ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీమియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మెప్మా పిడి శ్రీధర్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి డిపిఎం రమేష్,, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# కోర్టు కేసులో ఉన్న దర్గా భూమిని ఇతరులకు కట్టబెట్టే యత్నం

**కరీంనగర్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**



**దొడ్డిదారిన దర్గా భూమిని విక్రయించే కుట్రలు చేస్తే అడ్డుకుంటాం**

**అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టండి**

**ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, వక్ఫ్ అధికారులకు హాఫీజ్ యూసుఫ్ విజ్ఞప్తి**

నగర శివారులోని తీగల వంతెన వద్ద కోర్టు కేసులో ఉన్న హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గా భూమిని, కొందరు అక్రమార్కులు కలిసి ఇతరులకు విక్రయించడానికి కుట్రలు చేస్తున్నారని దర్గా పరిరక్షణ కమిటీ నేత హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసఫ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన 22 గుంటల దర్గా భూమిని అక్రమంగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి జరుగుతున్న కుట్రలపై దృష్టి సారించి, తక్షణమే శాఖా పరమైన చర్యలు చేపట్టాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనికీ, జిల్లా కలెక్టర్ ను కోరారు. కేసు ఓ.ఎస్ నెంబర్ 2287/2006, ఓఎస్ నెంబర్ 599/2006, ఓఎస్ నెంబర్ 119/2019 కరీంనగర్ కోర్టు లో, ఓ.ఎస్ నెంబర్ 1335/2012, 1588/2022 ద్వారా వక్ఫ్ ట్రిబ్యునల్ లో ఈదర్గాహ్ భూమికి సంబంధించిన ఒక ఎకరా రెండున్నర గుంటల భూమిపై కేసులు నడుస్తున్నాయన్నారు. అలుగునూర్ కు చెందిన కొందరు అక్రమార్కులు కలిసి దర్గా కమిటీ మాజీ అధ్యక్షుడు మాజీద్ అలీ మిలాఖాత్ అయి, దర్గా అధ్యక్ష పదవి కోసం ఇటీవల బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరి, అధికార దర్పాన్ని ఉపయోగిస్తూ, స్థానిక ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ దర్గా భూమిని ఇతరులకు అక్రమంగా కట్టబెట్టే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. దర్గాహ్ భూమిని పరి రక్షించాల్సింది పోయి, దర్గాహ్ భూమిని లోలోపల విక్రయించడానికి కుట్రలు చేస్తూ కొందరు బ్రోకర్లతో చేతులు కలిపి, లోపాయకారి ఒప్పందం చేసుకొని, కోర్టు కేసుల్లో, వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ లో ఉన్న దర్గాహ్ భూమిని అక్రమంగా ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించే దుర్మార్గపు ఆలోచనకు దిగడం సిగ్గు చేటన్నారు. దర్గాహ్ భూమి అన్యాక్రా ంతం కాకుండా, అక్రమా ర్కుల చేతిలోకి వెళ్లకుండా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, వక్ఫ్ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. షేర్ అలిబాబా దర్గాహ్ ను, దర్గాహ్ భూమిని తాము కలిసికట్టుగా రక్షించుకుంటామని, మాజిద్ అలీ ఎన్ని కుట్రలు చేసిన, తమ ప్రాణాలు అడ్డం పెట్టుకొని అడ్డుకొని తీరుతామన్నారు. దర్గాహ్ భూమితో చెలగాటం ఆడొద్దని, అక్రమార్కులు తమ తీరు మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో ఒడిశా టూరిజం రోడ్‌షో

**పర్యాటక అభివృద్ధిలో ఒడిశా ముందంజ**

**ఒడిశా ఉప ముఖ్యమంత్రి ప్రవతి పరిడా**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**




భారతదేశ పర్యాటక అభివృద్ధిలో ఒడిశా ముందంజలో ఉందని ఒడిశా ఉప ముఖ్యమంత్రి, పర్యాటక, మహిళా, శిశు అభివృద్ధి, మిషన్ శక్తి శాఖల మంత్రి ప్రవతి పరిడా తెలిపారు. ఒడిశా ప్రభుత్వ పర్యాటక శాఖ, భారత వాణిజ్య, పరిశ్రమల మండలి (ఫిక్కీ) సంయుక్తంగా హైదరాబాద్ తాజ్ కృష్ణలో ఒడిశా టూరిజం రోడ్‌షో నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒడిశాతో భాగస్వామ్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ రోడ్‌షో ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల మధ్య పర్యాటక, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి, పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి, వ్యూహాత్మక భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడానికి దోహదం చేయనుందన్నారు. తెలంగాణ ప్రాంతంలోని పర్యాటక నిపుణులు, పెట్టుబడిదారులకు ఈ రోడ్‌షో అద్భుతమైన అవకాశాలను అందిస్తుందన్నారు. హైదరాబాద్ ఒడిశాకు ప్రధాన మూలాధార మార్కెట్‌లలో ఒకటిగా ఉండటంతో, పరస్పర ప్రయోజనం, పర్యాటక వృద్ధిని నడిపించే భవిష్యత్ సహకారాలకు బలమైన పునాదిని సృష్టించేందుకు ఈ రోడ్‌షో ఒక అవకాశంగా ఉపయోగపడుతుందని తెలిపారు. పర్యాటక కమిషనర్, కార్యదర్శి బల్వంత్ సింగ్ మాట్లాడుతూ ఒడిశాను దేశీయ పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రానికి ఉన్న అత్యుత్తమ రహదారి నెట్‌వర్క్ పొరుగు రాష్ట్రాలతో కనెక్టివిటీ పెంచిందన్నారు. పీఎంయూ ఒడిశా టూరిజం హెడ్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ ఒడిశాను ప్రత్యక్షంగా వచ్చి చూడాలన్నారు. పర్యాటక అనుభవాన్ని తేలికగా, ఆనందంగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. డీటీఓలు, డీఎంసీలు, పెట్టుబడిదారులు తమ సామర్థ్యాన్ని గరిష్ఠంగా వినియోగించుకుని ఈ రంగం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# కుల జన గణన చారిత్రాత్మక విజయం

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :**



ఎన్నికల హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరిపిన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా బీసీ కుల జన గణన చేపట్టి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చారిత్రక విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లాకు చెందిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ.. మంగళవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... భారత్ జూడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో బీసీ కులగన చేపడతామని ఇచ్చిన మాట కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికార యంత్రంగానికి, ప్రభుత్వానికి బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఇప్పటికైనా బిజెపి బీఆర్ఎస్ నేతలు సమగ్ర కుటుంబ సర్వే కుల గణనపై తమ వైఖరిని మార్చుకొని ప్రభుత్వానికి సహకరించి సలహాలు సూచనలు ఇవ్వాలే తప్ప ప్రభుత్వాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తే రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ఆవేశానికి బలి కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశం లో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, రహమత్ హుస్సేన్, ముత్యం శంకర్, పురం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో సత్తాచాటిన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :**



ఇటీవల జరిగిన యునిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ ఆంగ్ల ఒలింపియాడ్ లో బి.దివ్యాన్ష్ 1వ తరగతి, వి.అక్షయ్, జె.సుదీక్ష, యం.ఆధ్య శ్రీ 2వ తరగతి, కె.రుషిక,పూరవ్ మిట్టల్, వశిష్ట నందన్ 3వ తరగతి, ఇ.ప్రద్యుమ్న 4వ తరగతి, ఎ.లౌక్య, జి.విహాన్ రెడ్డి 5వ తరగతి, ఎ.హాస్య పటేల్ 7వ తరగతి, ఎ.తపస్య, జోయా మెహ్విన్, వి.స్వేత, ఆర్.ఆర్యన్ 8వ తరగతి, వి.వైష్ణవి, ఆన్య రమీన్, జి.అక్షయ 9వ తరగతి, సి.శ్లోక, ఆధ్య చౌదరీ, ఎ.హంసిని 10 వ తరగతి కి చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, టి.యస్.వి.రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు సరిత, భవానీ, రబీంద్ర పాత్రో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డికి ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్స్ : షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**



కామారెడ్డి నియోజక వర్గంలోని వివిధ గ్రామాల అభివృద్ధి కొరకు ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్స్ లో సిసి రోడ్స్, డ్రెయిన్స్ నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు విడుదల చేయించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, వివిధ మండలాల అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.

# క్యాన్సర్‌పై 'యూనిఫై టు నోటిఫై' జాతీయ క్యాంపెయిన్ ప్రారంభం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**




: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో క్యాన్సర్ సెంటర్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), రాష్ట్ర ఆంకాలజీ సంఘాలు సంయుక్తంగా అపోలో క్యాన్సర్ సెంటర్ (ఆరిలోవ)లో 'యూనిఫై టు నోటిఫై' అనే జాతీయ క్యాంపెయిన్ ను ముఖ్య అతిథి, ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఐ వాణి, గౌరవ అతిథి, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మురళీ మోహన్ ప్రారంభించారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్ (విశాఖపట్నం) సీనియర్ మెడికల్, హేమేటో ఆంకాలజిస్ట్ డాక్టర్ రాకేష్ రెడ్డి బోయా, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వేంట్రపాటి ప్రదీప్, సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుమన్ దాస్, చీఫ్ రోబోటిక్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎంపీఎస్ చంద్ర కళ్యాణ్, డాక్టర్ జయశ్రీ, రేడియేషన్ ఆంకాలజిస్ట్, అపోలో క్యాన్సర్ సెంటర్స్, విశాఖపట్నంబీ డాక్టర్ ఆదిత్య నారాయణ్, సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, అపోలో క్యాన్సర్ సెంటర్స్, విశాఖపట్నంబీ డాక్టర్ బ్రహ్మాజీ నాయుడు, యూనిట్ హెడ్, అపోలో క్యాన్సర్ సెంటర్స్, విశాఖపట్నం పాల్గొన్నారు. డాక్టర్ వాణి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. 2025 నాటికి ఈ సంఖ్య 15.7 లక్షలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మురళీ మోహన్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను గుర్తించదగిన వ్యాధిగా గుర్తించడం వల్ల.. రియల్ టైమ్ డేటా సేకరణ, కచ్చితమైన నివేదికలు సాధ్యమవుతాయన్నారు. తద్వారా వ్యాధి స్థాయిని సరిగ్గా అంచనా వేయవచ్చన్నారు.

# నీటి సరఫరాలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):**



క్యాతనపల్లిలో మున్సిపాలిటీలో ఉన్నటువంటి అన్ని వార్డులలో నీటి సమస్య తలెత్తకుండా, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న అమృత్ 2.0 పథకం ద్వారా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఇందుకు సంబంధించి పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు నీటి సౌకర్యం అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ లు 100% వసూలు చేయాలని, అలాగే నర్సరీని సందర్శించడంతోపాటు డంప్ యార్డ్ ను పరిశీలించి బయో మైనింగ్ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై సమీక్ష

**మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 04(జనం సాక్షి):**



కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రానున్న శాసనమండలి, (ఎమ్మెల్సీ) పంచాయతీ,ఎంపీటీసీ, ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని (482) గ్రామపంచాయతీలు, (4110 ) వార్డుల వారీగా ఓటరు జాబితా సవరణలు అభ్యంతరాలు గ్రామపంచాయతీ, వార్డు పోలింగ్ బూత్ లు, వివిధ అంశాలపై వారితో చర్చించి సలహాలు, సూచనలు తీసుకున్నారు. జిల్లాలోని రెండవ ఓటరు సవరణ జాబితా ఓటరు సవరణలపై ఈరోజు రేపు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, ఆ వివరాలు సేకరిస్తామన్నారు. అలాగే జిల్లాలోని (193) ఎంపీటీసీ స్థానాల వివరాల గురించి చర్చించారు. ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం జిల్లాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ నాయుడు, భారత రాష్ట్ర సమితి నుండి మారినేని వెంకన్న, సిపిఐ పెరుగు కుమార్, కలెక్టరేట్ సూపర్డెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వేములవాడ గ్రంధాలయాన్ని వాడుకోవద్దు



**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుద్యోగుల వినతి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ గ్రంథాలయాన్ని నెల రోజులపాటు వాడుకోవడానికి జిల్లా అధికారులు ఇచ్చిన అనుమతి నిలిపివేయాలని కోరుతూ నిరుద్యోగులు ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందించారు. జాబ్ కాలెండర్ దృశ్య పోటీ పరీక్షలకు సన్నదం అవుతున్నట్లు వారు తెలిపారు. కోచింగ్ సెంటర్లకు వెళ్లి శిక్షణ తీసుకునే ఆర్థిక స్తోమత మాకు లేకపోవడంతో ప్రతిరోజు వేములవాడలోని గ్రంథాలయానికి వచ్చి చదువుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నెలరోజులపాటు గ్రంథాలయాన్ని మూసివేసి వాడుకోవడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ప్రత్యామ్నాయంగా మరో భవనాన్ని ఎన్నికల కోసం వాడుకోవాలని నిరుద్యోగుల పట్ల జిల్లా అధికార యంత్రాంగం సానుకూలంగా వ్యవహరించాలని వేడుకున్నారు. క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందచేశారు.

# తెలంగాణ కులగణనపై టీజీవో రాష్ట్ర కార్యదర్శి హర్షం



**హైదరాబాద్ (జనంసాక్షి)**

రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి టీజీవో అసోసియేషన్ ధన్యావాదాలు తెలిపింది. బీసీల రిపోర్టు తయారు చేసి దాన్ని ప్రభుత్వానికి అందజేసిన బీసీ కమిషన్‌కు సైతం కృతజ్ఞతలు చెప్పింది. కులగణన నిర్వహించడం మంచి నిర్ణయమని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎ. సత్యనారాయణ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్, సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ ఖాదర్,చంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాల లక్ష్మిలను కలిసి కృతజ్ఞతలు చెప్పారు.

# మెరుగైన వైద్యమే టచ్ ఆసుపత్రి లక్ష్యం

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**




ఆసుపత్రుల ప్రాథమిక లక్ష్యం రోగుల ప్రాణాలను కాపాడడం అని , ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యంగా ఇంటికి పంపడం ప్రధాన లక్ష్యమని టచ్ ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టచ్ ఆస్పత్రి యాజమాన్యం, అత్యవసర చికిత్స – సమయానికి వైద్యం ఎంతో ముఖ్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో టచ్ ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ ఘుర్కుండే కార్డియాలజిస్ట్ , డాక్టర్ వికాస్. ఎండి జనరల్ మెడిసిన్ , డాక్టర్ సుమన్. క్రిటికల్ ఎమర్జెన్సీ స్పెషలిస్ట్ లు మాట్లాడుతూ.. కార్డియాక్ సమస్యలు ఉన్న ఎందరో రోగులను టచ్ ఆసుపత్రి వైద్యులు ప్రాణాపాయం నుండి రక్షించి ఆరోగ్యంగా ఇంటికి పంపారని తెలిపారు . ఆసుపత్రికి ఆలస్యంగా రోగిని తీసుకురావడం,మరో ఆసుపత్రులలో సమయం వృధా చేయడం, రోగుల ఆరోగ్య పరిస్థితిని ముందుగా అంచనా వేయకపోవడం, షుగర్ లాంటి ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ప్రభావం చూపడం, వంటి పరిస్థితుల వల్ల, డాక్టర్లు ఎంతో కృషి చేసినా కొన్ని సందర్భాల్లో రోగులను రక్షించలేకపోవడం మాకు కూడా బాధ కలిగిస్తుందని వైద్య బృందం వెల్లడించింది.

**టచ్ ఆసుపత్రి విజయాలు**

ఇటీవలే టచ్ ఆసుపత్రిలో ఒక అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉన్న రోగి విజయవంతంగా డిశ్చార్జ్ అయ్యారు. ఆ రోగికి హార్ట్ స్ట్రోక్ వచ్చి అత్యవసరంగా మూడు స్టెంట్లు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. అత్యంత క్లిష్టమైన స్థితిలో హాస్పిటల్ చేరినప్పటికీ, వైద్యుల

సమయోచిత చికిత్స వల్ల రోగి ఆరోగ్యంగా ఇంటికి వెళ్లడం హాస్పిటల్ వైద్య నిపుణుల అంకితభావానికి నిదర్శనం అని ఆస్పత్రి యాజమాన్యం పేర్కొంది. "ఆసుపత్రి మాత్రమే బాధ్యత వహించాలనే దృక్పథం కాకుండా, సమయానికి వైద్యం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని టచ్ ఆసుపత్రి యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య నిపుణులు: డాక్టర్ సాయి పల్లవి,డాక్టర్ అతర్ పాల్గొన్నారు.

# మార్చి నాటికి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ

**పనులను పూర్తి చేయాలి :**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 04 (జనం సాక్షి)**



ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు మార్చికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్ సుందరీకరణ పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను వేరే చోటకు త్వరగా మార్చాలని, మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఆర్డీవో రాథోడ్ రమేష్ , ఆర్టీసీ అధికారులు, కూడా అధికారులు పాల్గొన్నారు. అనంతరం సూరారం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భాగ్యలక్ష్మి, సరస్వతి మహిళా స్వయం సహాయక సంఘాలకు

కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీను, రెడ్ కో డీఎం మహేశ్వర్ రెడ్డి ,ఆర్డీవో రాథోడ్ రమేష్ , సెర్ప్ డిపిఎం ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 04 (జనంసాక్షి)**



క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటామని, దీని ప్రధాన ఉద్దేశ్యం క్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, నివారణా చర్యలను ప్రోత్సహించడం, ఈ వ్యాధితో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడం అని తెలిపారు. మారుతున్న జీవనశైలి కారణంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. నిరంతర వ్యాయామం, చక్కని ఆరోగ్య అలవాట్లను పాటించడం ద్వారా క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు అన్నారు. క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉన్నాయని సరైన చికిత్స ద్వారా క్యాన్సర్ ను నయం చేసుకోవచ్చన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు, ఆరోగ్య సంరక్షణ పథకాలు ప్రవేశపెట్టిందని, ప్రజలు వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి సూచించారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అందిస్తున్న చికిత్సలకు కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగనిర్ధారణ గది, మందుల గది, బయటి రోగుల, లోపలి రోగుల విభాగాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వైద్యులు శ్రీనివాస్, తహసీల్దార్ మల్లేష్, ఎంపిడిఓ సురేష్, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు, పాల్గొన్నారు.

# తెలంగాణ నేతన్న పొదుపు పథకం ప్రారంభం

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**

తెలంగాణ చేనేత అభయ హస్త పథకం లో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు పథకంను పునః ప్రారంభం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు, సాంఘిక భద్రత కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులు సహకార రంగము,సహకారేతర రంగంలో ఉన్నటువంటి వారికి, దాన్ని సంబంధిత రంగుల అద్దకం,డిజైనింగ్, వార్పింగ్,వైండింగ్, సైజింగ్ చేసే అందరికీ ఈ పథకం వర్తిస్తుందని,18 సంవత్సరాలు పైబడిన వారు కనీసం 50 శాతం చేనేత వృత్తి నుండి ఆదాయం పొందే కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు . ఇందులో భాగంగా ప్రతి కార్మికుడు ప్రతినెల 15వ తేదీ లోపల తను సంపాదించిన వేతనం నుండి 8 శాతం ఆర్డి– 1 కు జమ చేసుకోవాలి

. తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే 16 శాతం వేతనాలను సంబంధిత ఆర్డి– 2 ఖాతాకు జమ చేయనున్నట్లు, ఎట్టి పరిస్థితులలో ఆర్ డి డబ్బు ను 24 నెలల లోపు తీసుకొనుటకు అనుమతి ఒపబడదని తెలిపారు.లబ్ధి పొందు చేనేత కార్మికుడు, సహాయ సంచాలకులు చేనేత, జోలి శాఖ వారు ఉమ్మడిగా ఆర్ డి– 1, ఆర్ డి–2 ఎస్.బి ఖాతాలను జాతీయ బ్యాంకులో తెరువవలెనని అన్నారు. ఈ పథకంకు అర్హత కలిగిన చేనేత కార్మికుల కళాకారుల, అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈ నెల 15లోగా సహాయ సంచాలకులు చేనేత, జౌళి శాఖ కార్యాలయమునకు సమర్పించాలని తెలిపారు.

# హన్మకొండ నుండి మేడారంకు 100 బస్సులు 400 ట్రిప్పులు...

**టీజీఎస్ఆర్టీసి రీజినల్ మేనేజర్ విజయభాను**

**ములుగు ప్రతినిధి, జనవరి 4 (జనంసాక్షి) :**



ములుగు జిల్లా మేడారం నందు జరుగు మినీ మేడారం జాతరకు తేదీ 09.02.2025 నుండి తేదీ 16.02.2025 వరకు టీజీఎస్ఆర్టీసి తరఫున హన్మకొండ నుండి మేడారం కు 100 బస్సులు 400 ట్రిప్స్ ఉదయం 6.00 గంటల నుండి నడపబడున్నాయని రీజనల్ మేనేజర్ విజయభాను తెలిపారు. అలాగే మినీ మేడారం జాతర ఐలాపూర్ నకు తేది 09-02-2025 ఆదివారం నుండి తేది 16-02-2025 ఆదివారం వరకు బస్సు లను మేడారం నుండి ఐలాపూర్ వయా ఊర ట్టం కొండాయి మీదుగా మూడు బస్సులు, మేడారం నుండి ఐలాపూర్ వయా చిన్న బోయినపల్లి కొండాయి మీదుగా మూడు బస్సులు నడుస్తాయి. ఈ సౌకర్యంను ప్రజలు ఉపయోగించు కోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రయాణికులకు రద్దీకి అనుకూలంగా మరిన్ని బస్సులను కూడా పెంచగలమని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

**ఖానాపూర్ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :**

**అభ్యాసన సామర్థ్యాలపై ఆరా వంద రోజుల ప్రణాళిక అమలు చేయాలని ఆదేశం**




నియోజకవర్గ కేంద్రంలోని బాల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం రెండు పాఠశాలలను తనిఖీ చేసిన సందర్భంగా బోధనా సామర్థ్యాలపై ఆమె ఆరా తీశారు. విద్యార్థిని విద్యార్థులతో సమానంగా కూర్చుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత పొందే విధంగా వందరోజుల ప్రణాళికను పకడ్బందీగా ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. అలాగే బాలికల్లో రక్తహీనత నిరోధించేందుకుగాను పల్లిపట్టి, మిల్లెట్, మొవలడ్డులను తూ.చ తప్పకుండా అందించాలని నొక్కి చెప్పారు. అలాగే మెనూ ప్రకారం భోజనం అందించడంతోపాటు సమయపాలన పాటించాలని ఆదేశించారు.

# ప్రతి పాఠశాల నుండి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నియామకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**



తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు పోక్సో చట్టంపై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే క్రమంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ తెలిపారు. మొట్టమొదటగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కామారెడ్డిలో అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసెఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరిం చారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, విద్యాబోధన ఒకటే కాదని, పిల్లల బాగోగులు చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. పోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పిల్లల పట్ల లైంగిక దాడులు జరుగకుండా ప్రొటెక్షన్ అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల,, సి. డబ్ల్యూ.సి. మెంబర్ స్వర్ణ లత,, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో 7 నుండి కుంభాభిషేకం..





**భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**

కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ఈ నెల 7నుండి 9 వరకు నిర్వహించనున్న కుంభాభిషేకం మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెప్పారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కుంభాభిషేకం మహోత్సవాల నిర్వహణపై దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, పోలీస్, అగ్నిమాపక, ఆర్టీసీ, సమాచార శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వరకు, బస్టాండ్ వద్ద గల దేవస్థానం ఆర్చి గేటు నుండి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ముందుగల ఆర్చి గేట్ వరకు, దేవస్థానం బయట ఆవరణ మొత్తం ప్రత్యేక స్వీపర్లను నియమించి ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కుంభాభిషేకం జరుగు మూడు రోజులు ప్రధాన ఘాట్, విఐపి ఘాట్ వరకు మొత్తం ప్రత్యేక పారిశుధ్య కార్మికులను నియమించి పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. 5 నుండి పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించాలని తెలిపారు. మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతలు పూడ్చాలని సూచించారు. 7 నుండి మూడు రోజులు అత్యవసర వైద్య సేవల నిమిత్తం అన్ని సదుపాయాలతో కూడిన మెడికల్ క్యాంపును పాత దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కార్యాలయం ముందు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నది వద్ద దేవస్థాన ప్రాంగణంలో భక్తుల మంచినీటి వసతికి గాను ఆర్.ఓ. వాటర్ డ్రమ్ముల ద్వారా మంచినీటి సౌకర్యాల కల్పన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయం వెనుక భాగంలో గల మరుగుదొడ్లను వినియోగం లోకి తేవాలని ఆదేశించారు. పోలీస్ శాఖ మూడు రోజులు శాంతి భద్రతల నిర్వహణ, పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ గోదావరి నదిలో డేంజర్ జోన్లను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తాత్కాలిక నీటి షవర్లను వృద్ధుల, చిన్న పిల్లల సౌకర్యార్థమై ఏర్పాటు చేయాలని తెలిపారు. స్త్రీలు బట్టలు మార్చుకొనుటకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా కుంబాభిషేకం జరుగు మూడు రోజులు వివిధ ప్రాంతాల నుండి కాళేశ్వరానికి ప్రత్యేక ఆర్టిసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. కుంబాభిషేకం జరుగు 3 రోజులు కాళేశ్వరము గ్రామము నకు, దేవాలయమునకు 24 గంటలు నిరాఠంకముగా విద్యుత్ సౌకర్యము కల్పించాలని సూచించారు. ప్రత్యామ్నాయ సరఫరాకు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నదిలో స్నాన ఘట్టాల వద్ద ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక అధికారులను, సిబ్బందిని ఏర్పాటు చేసి తగు చర్యలు జాగ్రత్తలు, చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ప్రమాదాలు జరుగకుండా ఉండుటకు ఇసుక లారీలను నియంత్రణ చేయాలని సూచించారు. దేవాలయాన్ని విద్యుద్దీకరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోస్టర్, కరపత్రములు, ఆహ్వాన పత్రికలు, ఫ్లెక్సీలు ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏ ఎస్పి బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, వైద్యాధికారి డా మధుసూదన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రహద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు కాలిపోయిన బాధితులను ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**



**స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 04, ( జనం సాక్షి )**

మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి కాలిపోయిన ఇండ్లను మంగళవా రం సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. కుటుంబాలను పరామర్శించిన అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లా డుతూ గ్యాస్ సిలిండర్ పెలి తోడండెల కృష్ణమూర్తి, మల్లయ్య, ఐలయ్య ఇండ్లు పూర్తిగా మంటల్లో కాలి పోయాయని ఆ కుటుంబాలు రోడ్డునపడ్డాయని వెంట నే కలెక్టర్ స్పందించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. మంటల్లో పూర్తిగా ఇల్లుకాలిపోవడంతో పాటు ఇంట్లో ఉన్న వస్తువులు మొత్తం కాలిపోయాయని అన్నారు. ఒక్కో కుటుంబానికి 20 లక్షల చొప్పున నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాల ని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయ కులు రాపర్తి రాజు,మునిగల రమేష్, కొడెపాక యాక య్య, కుర్ర ఉప్పలయ్య, కత్తుల రాజు, మంద మహేం దర్, సోమయ్య,దైద కుమార్, రాజు, కిష్టయ్య, సతీష్, కొమురయ్య,గొడిశాల యాదగిరి,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిడిపివో ఆత్మ హత్య యత్నం...

**నూగూర్ వెంకటాపురం ఫిబ్రవరి 04(జనం సాక్షి ):**





ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సిడిపివో ధనలక్ష్మి ఆత్మ హత్య విషయం కలకలం రేపింది. వివరాల ప్రకారం ప్రాజెక్టు కార్యాలయంలో ఆ శాఖకు చెందిన వారితో,సిడిపిఓ కు మధ్య అంతర్గత కలహాలు ఉండటంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ చేపిస్తారని భయంతో సిడిపిఓ మనోవేదనకురై తాను ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు సిడిపిఓ మీడియా ముఖంగా తెలిపారు .వాజేడు, వెంకటాపురం మండలాల్లో 168 అంగన్వాడీ కేంద్రలు ఉన్నాయన్నాయని ,అందులో వెంకటాపురం 94 కేంద్రాలు, వాజేడు 74 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టు కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్లు అందరితో కుటుంబంలాగా అందరితో కలిసి పనిచేస్తానని, కొంతమంది కావాలని తప్పుడు ఫిర్యాదు చేస్తూ, తనను మానసిక వేదన గురి చేస్తున్నారని సిడిపిఓ ధనలక్ష్మి తెలిపారు. ఆత్మహత్య ఘటన మీడియా ద్వారా తెలుసుకున్న పలువురు అంగన్వాడి టీచర్లు, ఆయాలు, కార్యకర్తలు,వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సిడిపివో ధనలక్ష్మి ని పరామర్శించారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
5 ఫిబ్రవరి 2025

# కులగణన సర్వే పెట్టి చేతులు దులుపుకుంటే ఎలా?

**సభలో ప్రభుత్వాన్ని నిలదీసిన కూనంనేని సాంబశివరావు**



**హైదరాబాద్, ఫిబ్రవరి4 (జనంసాక్షి) :** కులగణనపై అసెంబ్లీలో చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దని సీపీఎం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కులగణనపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. కులగణన సర్వేపై అనేక అభ్యంతరాలు ఉన్నాయన్నారు. సర్వేను సభలో పెట్టారు..దీని ఉద్దేశమేంటో చెప్పాలన్నారు. 3 లక్షల కుటుంబాలు సర్వేలు పాల్గొనలేదని చెప్పారు. ఒక పనిచేస్తే విమర్శలు సాధారణమని అన్నారు. సమాచారం దాస్తే ఎవరికేం ఉపయోగమో తనకు తెలియదన్నారు. ప్రభుత్వంపై విమర్శల కంటే సూచనలు ఇస్తే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. కులగణన జాబితాను గ్రామాల్లో పెట్టి మిగిలిన వారి పేర్లు నమోదు చేయాలి. రీ సర్వే చేయాలంటే ఎప్పటికీ అవ్వదు. 2014 సర్వేను ఈ సర్వేతో పోల్చకూడదన్నారు. ఒక్కరోజులో హడావిడిగా చేసిన సర్వేకు ఈ సర్వేకు చాలా తేడా ఉంటది. సర్వేను సభలో పెట్టారు దీని ఉద్దేశం ఏంటి.?. బీసీ రిజర్వేషన్లు పెంచుతారా లేదా.. పెంచితే ఎంత. లేకపోతే ఈ సర్వే కాగితాలకే పరిమితమవుతుంది. 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దని సుప్రీం చెప్పింది. జడ్జిమెంట్ కు లోబడే ప్రభుత్వం పనిచేస్తుందా?. కామారెడ్డిలో 44 శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. ఎంత పెంచినా ప్రాక్టికల్ గా ఉండాలి. ఇక్కడ చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దు. బీసీ, ఎస్సీలకు ఉన్న మేధస్సు, పనితనం ఎవరికీ లేదు. నైపుణ్యం ఎక్కువున్న వాళ్లలో బీసీలే ఎక్కువ. నేర్పరితనం ఉన్నవాళ్లను కులంపేరుతో బంధించారు. గ్రామంలో ఒకరికి ఉద్యోగం వస్తే వందల మందిని ప్రభావితం చేస్తాడు. తెలుగు రాష్ట్రాల్లో కులగణన ప్రయత్నం ఎప్పుడు జరగలేదు అని కూనంనేని అన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసే వరకూ ఐక్యపోరాటాలు



- ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్మాణం వెంటనే ఆపాలి
- ప్రభుత్వం అనుమతులు వెంటనే రద్దు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ బృందంతో కలిసి ఫ్యాక్టరీ నిర్మాణ స్థలం వద్ద చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గత 13 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షల వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ స్థానికంగా ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైనది కాదని కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదని తెలిపారు. 27 ఎకరాలు భూమి పరిశ్రమ కోసం సేకరించామని చెబుతున్న యాజమాన్యం కేవలం 6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే నాలా పర్మిషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ దగ్గర తీసుకున్నారని తెలిపారు. పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారని పంటలు వేశారని ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని, అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నదన్వాడ గ్రామం ముంపుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే వచ్చే ఇబ్బందులు ధ్వనికాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వీటివల్ల వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ప్రజలను విస్మరించి కేవలం పెట్టుబడిదారులకు న్యాయం చేయడం కోసమే గతప్రభుత్వ వైఖరి ఉన్నట్లుగా అర్థమవుతుందని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే ఇబ్బందులు ఎదురవుతాయని తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని తుంగభద్ర నది నీళ్లు కాలుష్యం అవుతాయని రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూరు, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపు, పచ్చర్ల,తుమ్మిళ్ల, ముండ్లదిన్నె, తాండ్రపాడు, గార్లపాడు, తనగల తదితర గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు దగ్గర కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పార్లపల్లి దగ్గర నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీల పరిస్థితులు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని ప్రజల ఆందోళనను పరిగణలోకి తీసుకొని పరిశ్రమ యాజమాన్యం నిర్మించ తలపెట్టిన పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామాల రైతులందరూ గత నాలుగు నెలలుగా నిర్విరామంగా వివిధ రూపాలలో పోరాటాలు కొనసాగించడం అభినందనీయమని గ్రామాలలో కమిటీలు వేయడం ప్రజల ఐక్యపరచడం భవిష్యత్తు పోరాటానికి తెలిపారు. రాజకీయ ప్రలోభాలు పెట్టిన బెదిరింపులకు గురిచేసిన అదరకుండా బెదరకుండా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలని ప్రజాతంత్ర యుతంగా పోరాటం చేసే హక్కు ఎవరికైనా ఉంటుందని ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పోరాడుతున్న రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులు పెడితే సిపిఎం పార్టీగా వారికి అండగా నిలిచి పోరాడుతామని తెలిపారు.ఒకవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ మరోవైపు స్థానికంగా అదే పార్టీకి సంబంధించిన నాయకులు పరిశ్రమను వ్యతిరేకిస్తున్నామంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వంతో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయించాలని అన్నారు. రైతులు చేస్తున్న దీక్షల దగ్గరికి వెళ్లి మద్దతు తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి తో పాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరంజ్యోతి, రేపల్లె దేవదాసు, జీకే ఈదన్న, మద్దిలేటి, రమేష్, రాజోలి మండల కార్యదర్శి విజయ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు సామేలు,కర్ణ దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్

- భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం



**న్యూమార్క్, ఫిబ్రవరి4 (జనంసాక్షి) :** జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్లైనర్ క్యాప్సుల్లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. త్వరలో ఈ పనిని పూర్తిచేస్తామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వారిద్దరినీ తిరిగి భూమి పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు.

# ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్రాజ్

- కీలక పత్రాలు సమర్పించినట్లు సమాచారం!



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎఫ్డీసీ) చైర్మన్ దిల్ రాజు మంగళవారం ఉదయం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు నివాసంలో ఐటీ తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. విచారణకు రావాలని ఐటీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో వ్యక్తిగత విచారణకు హాజరయ్యారు దిల్ రాజు. డాక్యుమెంట్స్, బ్యాంకు వివరాలతో ఐటీ కార్యాలయానికి నిర్మాత విచారణకు వచ్చారు. వారం క్రితం దిల్ రాజు ఇంటితో పాటు అతని కార్యాలయం, వారి కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో ఐటీ శాఖ సోదాలు చేశారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు వివరాలు, ఐదు సంవత్సరాల పాటు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలతో విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు ఇచ్చింది ఐటీ. ఈ నేపథ్యంలో కొన్ని పత్రాలతో పాటు ఆదాయపు చెల్లింపులపై పూర్తి స్థాయి పత్రాలతో దిల్రాజు విచారణకు హాజరయ్యారు. 2023 నుంచి 2025 వరకు సినీ నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడులు, వచ్చిన ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకురావాలంటూ ఐటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఐటీకార్యాలయానికి వచ్చిన దిల్రాజు విచారణను ఎదుర్కుంటున్నారు. మరో రెండు గంటల్లో విచారణ ముగియనుంది. ఐటీ విచారణ ముగిసిన తర్వాత దిల్ రాజు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు, అనుమానాలతో ఐటీ శాఖ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు సోదాలు జరిగాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపైనా దృష్టి పెట్టారు ఐటీ అధికారులు. గత రెండేళ్లుగా దిల్రాజు బ్యానర్లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. దిల్ రాజుతో పాటు టాలీవుడ్కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.

# ఏపీలో కులగణన సర్వే చేపట్టండి

- సర్వేతో తెలంగాణ ఆదర్శంగా నిలిచింది
- కూటమి సర్కార్కు షర్మిల డిమాండ్




**విజయవాడ, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని.. అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఇదే పరిస్థితి ఉంటుందని తాము నమ్ముతున్నామని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల పేర్కొన్నారు.



## భారీగా ఎండు గంజాయి పట్టివేత

**పరకాల, ఫిబ్రవరి 4 (జనం సాక్షి):** పరకాలలో మంగళవారం రోజున నిషేధిత ఎండు గంజాయిని పరకాల పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పరకాల సిఐ వి క్రాంతి కుమార్ ఆదేశానుసారం పరకాల హనుమకొండ ప్రధాన రహదారిపై ఎస్సై శివకృష్ణ, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో విచారించగా వారి వద్ద ఉన్న బ్యాగుల లో 41 కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు తెలిపారు. ఒరిస్సాకు చెందిన ప్రేమందాస్ తను బామ్మర్ది సౌమ్య రంజన్రావు ఒరిస్సా నుండి ముంబైకి తరలిస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయి విలువ 10, 27, 250 రూపాయలుగా తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ క్రాంతి కుమార్ తెలిపారు.

## ఉపాధిహామీలో 1.55 కోట్ల మంది కార్మికుల తొలగింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న వారిలో 2022-24 మధ్యకాలంలో 1.55 కోట్ల మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి కమలేశ్ పాసవాన్ లోక్సభలో ఈ విషయాన్ని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 86,17,887 మంది, 2023-24లో 68,86,532 మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రెండేళ్లలో మొత్తంగా 1,55,04,419 మంది కార్మికుల పేర్లను తొలగించామన్నారు. నకిలీ, తప్పుడు జాబ్ కార్డులు, గ్రామాల నుంచి కార్మికుల కుటుంబాలు తరలిపోవడం లేదా సంబంధిత గ్రామాలను పట్టణాలుగా వర్గీకరించడం తదితర అంశాలు ఇందుకు కారణంగా చెప్పారు.

# 'భూభారతి' కోసం ధరణి బాధితుల ఎదురుచూపులు

- నెలరోజులుగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు
- వెబ్ సైట్ తెరుచకోక ఇబ్బందులు
- తప్పులను సరిచేస్తారనే ఆశల్లో రైతులు







**వనపర్తి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** భూ సమస్యల నివారణ దిశగా భూభారతి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చింది. ధరణి స్థానంలో వచ్చిన చట్టంలో భూములకు సంబంధించిన పాత సమస్యలు పునరావృతం కాకూడదని భావించిన ప్రభుత్వం, సుమారు 5 నెలల పాటు వివిధ వర్గాల ప్రతినిధులతో చర్చించింది. భూ సమస్యల గురించి అపార అనుభవం కలిగిన నిష్ణాతులు, న్యాయ కోవిదులు, పరిపాలనా రంగానికి చెందిన నిపుణులతో పలుమార్లు సమావేశాలు, సమీక్షలు చేసి నివేదికలు తీసుకుంది .ఆ తదుపరి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి భూభారతి పేరుతో 2025 నూతన రెవిన్యు చట్టాన్ని రూపొందించింది.దీంతో ధరణి పోర్టల్ లో సమస్యలున్న బాధితుల్లో తమ భూముల వివరాలను సరిచేసుకోవచ్చన్న ఆశలు చిగురించాయి అందుకే భూభారతి చట్టం రాక కోసం ఎదురు అమలు కోసం ఎదురుచూస్తున్నారు.

### మొరాయిస్తున్న వెబ్ సైట్ తో నిలిచిన భూ లావాదేవీలు

భూభారతి రెవిన్యూ చట్టం ప్రకారం భూముల లావాదేవీలు ఇంకా ప్రారంభం కాలేదు. నూతన చట్టాన్ని రూపొందించినప్పటికి దానికి సంబంధించిన డాటాను ఇంకా పబ్లిక్ డొమైన్ లోకి తీసుకురాలేదు. ఇప్పటికీ ధరణి పోర్టల్ ను అనుమతిస్తుండడం వలన భూముల క్రయవిక్రయాల సమస్య మరింత జటిలంగా మారిందని డాక్యుమెంట్ల రైటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరణి పోర్టల్ ను ఇంకా కొనసాగిస్తున్నప్పటికీ ఆ వెబ్ సైట్ పనిచేయడం లేదు దీంతో భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదు సుమారు నెల రోజులుగా ధరణి వెబ్ సైట్ మొరాయిస్తున్నదని, మీ సేవా సెంటర్ల నిర్వాహకులు రెవిన్యూ అధికారులు తెలిపారు. పొద్దస్తమానం వెబ్ సైట్ కోసం సెర్చ్ చేయగా ఎప్పుడో ఓ సారి ఓపెన్ అవుతోందని, కాని డాటాలో సమాచారాన్ని నింపేలోగా సైట్ క్లోజ్ అవుతున్నదని అంటున్నారు, గతంలో ఇలాంటి సమస్యలు ఎదురైన సందర్భాల్లో అప్పటి ధరణి నిర్వాహకులు సరి చేసే వారని, ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ల డబ్బులను ముందుగానే ఆన్ లైన్ పేమెంట్ చేయడం తప్పనిసరి అయినందున స్లాట్ బుకింగ్ చేసుకుంటున్నారని కాని రిజిస్ట్రేషన్ల ప్రాసెస్ కు అవరోధాలు ఏర్పడుతున్నయని రెవిన్యూ అధికారులు వాపోతున్నారు.

### ధరణి కష్టాలకు భూభారతి'తో చెల్లు!

కొత్త రెవెన్యూ చట్టం భూ భారతితో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు రానున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్ను కూడా కేటాయించనున్నారు. భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాలి. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. భూభారతి రూల్స్ను సైతం ప్రభుత్వం రెవెన్యూ నిపుణుల అభిప్రాయాల మేరకు రూపొందిస్తే ఈ చట్టం పరిపూర్ణం కానుంది. చరిత్రలో గొప్ప భూ చట్టంగా మిగిలిపోనుంది.ధరణి పోర్టల్లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. ప్రస్తుతం భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా ఇకపై అనుభవదారు (కాస్తు) కాలమ్ సహా మొత్తం 11 కాలములు ఉంటాయి. పార్ట్బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. జిల్లా స్థాయిలోనే భూసమస్యలు పరిష్కారం అయ్యే వ్యవస్థ అందుబాటులోకి రానుంది. జిల్లా స్థాయిలోనే ట్రిబ్యునళ్లను సైతం ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. వీటితో కోర్టులపై ఒత్తిడి కూడా తగ్గనుంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370